# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ యాస్మిన్ భాష



2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ — సా॥ 06 : 31

సహర్ — ఉ॥ 04 : 43





## కొండగట్టుకు పోటెత్తిన భక్తజనం

2 లో..

**ఘనంగా చిన్న హనుమాన్ జయంతి**
**రాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఆలయం రద్దీ**
**దీక్ష విరమణ చేసుకున్న వేలాది మంది భక్తులు**

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో బుధవారం చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనెల 4 నుండి ఉత్సవాలు ప్రారంభం కాగా బుధవారం స్వామివారి పుట్టిన రోజు సందర్భంగా ఆలయం గర్భగుడిలో ప్రత్యేక అలంకరణ చేసిన అర్చకులు అనంతరం శ్రీ స్వామివారికి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు.

## ప్రభుత్వానికి ఎలాంటి ఎమోషన్స్ లేవు

- బిఆర్ఎస్‌కు బలగం సినిమా చూపించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భార్య అపర్ణ

2లో...



## కరీంనగర్ జైలు నుంచి బండి సంజయ్ లేఖ

**- ఎంతో మంది నాయకులు తూటాలకు బలయ్యారు**
**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కుమార్**

2లో...



**కరీంనగర్, ప్రభాతవార్త :** బిజెపి పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా కేంద్ర కారాగారం నుండి లేఖ విడుదల చేశారు.

## రాష్ట్రానికి.. దేశానికే .. తలమానికంగా కరీంనగర్ అభివృద్ధి

2లో...



**అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలి**

## ఏప్రిల్ 14న 125 అడుగుల వైభవోపేతంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ ఏప్రిల్ 14న వైభవోపేతంగా జరుగుతుందని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి తెలిపారు.

2 లో..



# కొండగట్టుకు పోటెత్తిన భక్త జనం





మొదటి పేజి తురువాయి..

ఆలయంలో నిర్వహించే చిన్న జయంతికి వేలాది మంది భక్తులు స్వామివారి దీక్ష స్వీకరణ చేపట్టారు. దీక్షలు విరమణకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు కొండగట్టుకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా దీక్షల విరమణకు ఏర్పాటు చేసిన మండపం వద్ద క్యూలైన్లన్ని తెల్లవారుజాము వరకు నిండిపోయాయి. పగలంతా ఎండలు ఉన్నందున భక్తులు మంగళవారం సాయంత్రం నుండి వేలాదిగా కొండపైకి తరలివచ్చి తమ మాల విరమణ చేసుకున్న అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కొండపైన సెల్ ఫోన్ సిగ్నిల్స్ సరిగా లేనందున ఆలయ అధికారులకు వివిధ శాఖల విధి నిర్వహణలో ఉండే పోలీసులకు వాకీ టాకీలను సమకూర్చారు. దీని ద్వారా ఉత్సవాలలో ఎక్కడ ఎటువంటి అవసరం ఉన్న వెంటనే సమకూర్చుటకు, భక్తులకు ఇక్కట్లు కలగకుండా ఏర్పాట్లు చేయుటకు వీటి సేవలను వినియోగించారు. కాగా బుధవారం ఉదయం వేళ అధిక సంఖ్యలో భక్తులు చేరుకోగా తిరిగి సాయంత్రం నుండి కాలినడకన వివిధ ప్రాంతాల నుండి దీక్ష స్వాములు చేరుకుంటున్నారు. అనేక మంది చిన్నారులు కూడా హనుమాన్ దీక్షలను స్వీకరించి విరమణ చేసుకున్నారు.

**జై శ్రీరామ్.... జై హనుమాన్ తో మార్మోగిన కొండగట్టు...:** ఉత్సవాలకు హాజరవుతున్న వేలాది మంది దీక్ష స్వాములు గుంపులుగా హనుమాన్ నామ స్మరణతో కొండగట్టుకు తరలివచ్చారు. జైశ్రీరామ్.... జై హనుమాన్ నామస్మరణతో కొండగట్టు ఆలయం పరిసరాలన్ని మార్మోగాయి. ఈసారి జయంతి సందర్భంగా గతంలో కంటే మెరుగ్గానే ఏర్పాట్లు చేశారు. కాగా జయంతి ఉత్సవాల సందర్భంగా ఇప్పటి వరకు సుమారు లక్షకు పైగానే భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా, ఆలయ ఈవో వెంకటేష్, ఏఈవో శ్రీనివాస్, ఫౌండర్ ట్రస్ట్ మారుతి ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేశారు.

# కరీంనగర్ జైల్ నుంచి బండి సంజయ్ లేఖ

మొదటి పేజి తురువాయి..

ముందుగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి స్థాపించి నేటికి 43 ఏళ్లయ్యిందని, ఈ నాలుగు దశాబ్దాల కాలంలో బిజెపి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందన్నారు. పార్టీ కోసం ఎంతో మంది తమ జీవితాలనే త్యాగం ఏశారని, మరెందరో తమ ప్రాణాలను అర్పించారన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మొదలు వాజ్‌పేయి వరకు ఎంతో మంది మహా నేతలు తమ సర్వస్వాన్ని పార్టీ కోసం ధారపోశారన్నారు. మన రాష్ట్రంలో డిఎన్ రెడ్డి మొదలు చలపతి రావు, రామారావు, టైగర్ నరేంద్ర లాంటి ఎంతో మంది జీవిత కాలమంతా పార్టీ కోసం పనిచేశారన్నారు. జితేందర్ రెడ్డి లాంటి వాళ్లు నక్సలైట్లకు ఎదురొడ్డి పార్టీ కోసం పనిచేసి తూటాలకు బలయ్యారన్నారు. ఎంతో మంది నేలను ఏళ్ల తరబడి జైళ్లో పెట్టినా వారు అదరలేదు.. బెదరలేదని, సిద్ధాంతం కోసం, ప్రజల కోసం పోరాడారని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీల మాదిరిగా బిజెపికి అధికారం ఒక్కటే లక్ష్యం కాదన్నారు. మహోన్నతమైన భారతీయ సమాజం నిర్మాణమే బిజెపి అంతిమ లక్ష్యం అన్నారు. స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్లుగా ఆ లక్ష్య సాధన కోసం జీవితకాలం పట్టినా ఫరవాలేదన్నారు. చివరకు ప్రాణం పోయినా ఫర్వాలేదని, వచ్చే జన్మలోనూ ఆ లక్ష్య సాధన కోసమే పనిచేద్దామని పార్టీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే గిట్టని పార్టీలు, పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని మనమీద ఎన్నో కుట్రలు, [illegible] ఒడిగడతాయని, తనపై మోపిన పేపర్ లీకేజీ కేసు ఆ కుట్రలో భాగమే అన్నారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలో వైఫల్యాలను, ప్రభుత్వ తప్పిదాలను, ఐటి శాఖ మంత్రిగా ఉన్న కెసిఆర్ కుమారుడి పాత్రను ఎత్తి చూపుతూ 30 లక్షల మంది నిరుద్యోగుల కుటుంబాల పక్షాన గళమెత్తుతూ అలుపెరుగకుండా బిజెపి చేస్తున్న ఉద్యమాలను నిలువరిచేందుకు, కార్యకర్తలను నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే కెసిఆర్ ప్రభుత్వం తమపై టెన్త్ పేపర్ లీకేజీ కుట్ర కేసు మోపి జైలుకు పంపిందన్నారు.



# ప్రభుత్వానికి ఎలాంటి ఎమోషన్స్ లేవు

మొదటి పేజి తురువాయి..

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఎమోషన్స్ లేవని, మానవ సంబంధాల విలువ తెలియాలంటే బలగం సినిమా చూపించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భార్య అపర్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న బండి సంజయ్‌ను ఆమె ములాఖత్ ద్వారా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను జైలులో ఉన్న సంజయ్‌ను కలిసినప్పుడు తన వెన్నంటి నడుస్తున్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోడీ పర్యటన సక్సెస్ చేయాలని కోరడంతో పాటు రాష్ట్రంలోని 35 లక్షల మంది నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్నానని సంజయ్ ఉద్వేగభరితంగా మాట్లాడారని అపర్ణ తెలిపారు. అంతిమంగా గెలిచేది న్యాయమేనని, తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేయడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న బిజెపి కార్యకర్తలందరిని సంజయ్ అభినందించారన్నారు. బండి సంజయన్‌ను కలిసిన వారిలో ఆయన పెద్దన్న బండి శ్రవణ్, కరీంనగర్ లోక్‌సభ ఇంఛార్జి బోయినపల్లి ప్రవీణ్ ఉన్నారు.






# రాష్ట్రానికి.. దేశానికే.. తలమానికంగా కరీంనగర్ అభివృది

మొదటి పేజి తురువాయి..

**అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలి**

**రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాష్ట్రానికి.. దేశానికే.. తలమానికంగా నిలిచేలా కరీంనగర్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ చరిత్రలో ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మరోసారి ఎమ్మెల్యేగా గెలవలేదన్నారు. 2000 సంవత్సరంలో రాజకీయంలోకి వచ్చిన తనని కౌన్సిలర్‌గా గెలిపించారని 2005లో కార్పొరేటర్‌గా, 2009 నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా లేకుండా గెలిపించిన కరీంనగర్ ప్రజానీకానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. మీరే మా బలం.. బలగం.., మీరు లేకపోతే ఈ గెలుపు లేదు.. ఇది నాపైన బాధ్యతను మరింత పెంచి విధుల పట్ల భయంతో నిలిచేలా చేస్తోందన్నారు. ఇంతగా ఆదరిస్తున్న కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తనదే అన్నారు. తన శక్తి మేరకు పని చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఎక్కడికెళ్లినా మీది ఏ ఊరు అంటే కరీంనగర్ అని.. మీ ఎమ్మెల్యే ఎవరంటే గంగుల కమలాకర్ అని గర్వంగా చెప్పుకునేలా చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎంపిపి పిల్లి శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రెడ్డవేణి మధు, జడ్పీటీసీ పిట్టల కరుణ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాష

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టెన్త్ క్లాస్ బోర్డ్ ఎగ్జాంలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ఎగ్జామ్స్ పురానిపేట ప్రభుత్వం ఉన్నత పాఠశాల గౌతమ్ మోడల్ స్కూల్ గోవింద్‌పల్లి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న వైభవోపేతంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

మొదటి పేజి తురువాయి..

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ ఏప్రిల్ 14న వైభవోపేతంగా జరుగుతుందని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి వేడుకలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని, దీన్ని విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి 300 మంది అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి 6 బస్సులతో ప్రజలను తరలించాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మండల కేంద్రం నుంచి బస్సులు నడపాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ తరలింపు చేయాలని తెలిపారు. అనంతరం రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభోత్సవానికి అధికారులు సన్నద్ధం కావాలని, గొర్రెల పంపిణీపై క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

### శ్రీరామనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు..

### భక్తుల రాకతో ఆలయాలు కిటకిట





కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని బస్టాండ్ రోడ్ శ్రీఆంజనేయస్వామి, ప్రకాశంరోడ్‌లోని శ్రీసత్య అభయాంజనేయస్వామి, రామ్‌నగర్ హన్మాన్ ఆలయం, కల్లూర్ రోడ్‌లోని శ్రీహనుమాన్ ఆలయం, కాల్వగడ్డలోని ఆలయం, వేములవాడ రోడ్‌లోని దేవాలయాలతో పాటూ పట్టణంలోని పలు ఏరియాల్లో ఉన్న హన్మాన్ ఆలయాల్లో హన్మాన్ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి ఆలయంలో సుప్రభాతం, మూల విరాట్టు అభిషేకం, హవనం, పూర్ణాహుతి, భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీసత్య అభయాంజనేయస్వామి ఆలయంలో కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు స్థానిక బస్టాండ్‌రోడ్‌లోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరిని ఆలయ పక్షాన ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో వందలాది మంది భక్తులు పాల్గొనడం, శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో బిజెపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పలు గ్రామాలలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలతో పాటు పోత్కపల్లి లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శనిగరపు రమేష్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఎగురవేశారు. కొలనూర్‌లో జిల్లా కార్యదర్శి కైరునిసా తాజ్ ఆధ్వర్యంలో మండలప్రధాన కార్యదర్శి పుల్ల సదయ్య జెండా ఎగురవేశారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ.... 1980 వ సంవత్సరం ఏప్రిల్ 6వ తేదిన భారతీయ జనతా పార్టీగా పురుడుపోసుకున్న పార్టీ 1984 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కేవలం 2 స్థానాల్లో మాత్రమే విజయం సాధించి అప్పటి నుండి నిరంతరం శ్రమిస్తూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన అటల్ జీ ఆద్వాని జీ లు 2014 లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపికి 282 ఎంపి స్థానాలు ప్రజలు కట్టబెట్టారు. 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 303 ఎంపిలను గెలిచారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది. కనుక రాబోయే 2024 లో 350 స్థానాల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టబోతుంది. అలాగే తెలంగాణ లో కూడా అధికారంలోకి రావడానికి జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం కలిసి కృషి చేస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు తాజ్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృధ్వీరాజ్, సిరిసేటి వీరాస్వామి, గొడుగు బిక్షపతి, మధునయ్య, మల్లారెడ్డి, మధునయ్య, శ్రీనివాస్, పాపయ్య, నరేష్, శ్రీనివాస్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు అంజన్న భక్తుల సేవలో హరి అశోక్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

సీనియర్ సిటీజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,పలు సంఘాల గౌరవ అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్‌కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా కొండగట్టు అంజన్న దర్శనానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తాగునీరు,మజ్జిగ,పండ్లు అందిస్తూ రోజంతా తాను,తమ సంఘాల సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం హనుమాన్ జయంతి రోజున హరి అశోక్‌కుమార్ పుట్టినరోజు రావడంతో కొండగట్టు పుణ్యక్షేత్రం లోనే భక్తులకు సేవలు అందిస్తు పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ భక్తులకు అందించే సేవలను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ప్రారంభించారు.హరి అశోక్ కుమార్ సేవల్ని ఆమె అభినందించారు.అనంతరం జగిత్యాల పట్టణంలో పుప్పాల నారాయణ స్మారక భవన్‌లో 10 మంది నిరుపేద వృద్ధులకు



పాదరక్షలు,గొడుగులు హరి అశోక్‌కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,టి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షుడు ఎండి.యాకూబ్,టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి, రెవెన్యూ జిల్లా కార్యదర్శి కృష్ణ, సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించిన జిఎం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రూ.16.31లక్షల వ్యయంతో 2.4 మీటర్ల వెడల్పు, 750 మీటర్ల పొడవుతో నూతనంగా యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ ప్రారంభించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఈ ట్రాక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం రాంరెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## రక్తదానం చేసి రోగిని ఆదుకున్న యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన మ్యాక హనుమాన్లు అనే వ్యక్తి కాలు ఆపరేషన్ నిమిత్తం జగిత్యాలలోని ఓ ప్రైవేటు దవాఖానాలో చేరగా డాక్టర్లు అతనికి ఓ పాజిటివ్ రక్తం అవసరమని పేర్కొన్నారు. దీంతో సదరు రోగి కుటుంబ సభ్యులు వెంటనే మల్యాల మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూడం రామాంజనేయులు సంప్రదించగా ఆయన పెగడపల్లి మండలం బత్కపల్లి గ్రామానికి చెందిన అన్నం సాగర్ అనే యువకుడికి పరిస్థితిని వివరించి రక్తదానం చేసేందుకు ఒప్పించాడు. ఈ మేరకు బుధవారం రోజు జగిత్యాల వెళ్ళి రోగికి రక్తదానం చేసి ఆదుకున్నట్లు రామాంజనేయులు తెలిపారు.

## ముత్తారంలో హనుమాన్ శోభయాత్ర

ముత్తారం, ప్రభాతవార్త.

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలో భజరంగ్ దళ్ నాయకులు కోటగిరి అంజి ఆధ్వర్యంలో 20 మంది హనుమాన్ భక్తులు శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా హెడ్ కానిస్టేబుల్ సురేందర్, సిబ్బంది లకన్, మధునయ్యలు బందోబస్తు చేపట్టారు.

## నేరాలు-దారుణాలు



## టిఎస్‌పిఎస్‌సి, లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకే బండి సంజయ్ అరెస్ట్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



టిఎస్‌పిఎస్‌సి, లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించడానికి బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న కుట్రలో భాగమే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ బండి సంజయ్ అరెస్ట్ వ్యవహారం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ అన్నారు. పార్టీ పెద్దపల్లి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి పేపర్ లీకేజీ విషయంలో ఎంపీ బండి సంజయ్ పాత్ర ఉందని అరెస్ట్ చేసిన తెలంగాణ పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీల ముఖ్య కార్యకులైన టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేకపోతున్నారని, 10వ తరగతి పేపర్ లీకేజీపై మాట్లాడిన మంత్రులు గ్రూప్ 1 పేపర్ లీకేజీపై ఎందు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ విషయంలో బాధ్యులైన ఉపాధ్యాయులను వెంటనే సర్వీస్ నుంచి చేశారని, అదేవిధంగా టిఎస్‌పిఎస్‌లో పేపర్లు అమ్మకానికి పెట్టిన చైర్మన్‌ను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. వెంటనే టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, బోర్డు కమిటీ వెంటనే రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నార్ల గోపాల్ యాదవ్, సాతూరి అనిల్, రియాజ్, కల్వల శోభ, రాజబాబు, రామిళ్ల శారద, బోయిన రంజిత్, అల్లెపు చంద్ర శేఖర్, తోట మధు తదితరులున్నారు.

## చిరుతల రామాయణం ప్రదర్శించడం గొప్ప విషయం

### - కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని 14 గ్రామాల జాన పద కళాకారులకు ఒక్క వద్ద చేర్చి చిరుతల రామాయణం ప్రదర్శించడం గొప్ప విషయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి అన్నారు. 69టివి అధినేత మొగిలికిరణ్ యాధవ్ ఆధ్వర్యంలో మంథని ముత్తారం మండలంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన చరిరుల రామాయణం గురువారం పట్టాభిషేక మహోత్సవంలో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొన్నారు. కథ కళా బృందానికి 10వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను కళా బృందం వారు ఘనంగా సన్మానించారు. శ్రీరామ చంద్రుని అనుగ్రహంతో మంథని నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, పాడి పంటలు సుఖ సంతోషాలతో ఉండాలని చల్లా నారాయణ రెడ్డి వేడుకున్నారు.

## అంజన్న భక్తులకు హనుమాన్ చాలీసా, మజ్జీగ, పండ్లు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



కొండగట్టులో జరుగుతున్న చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం కరీం నగర్, జగిత్యాల ప్రధాన మార్గం లోని మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో గల పెట్రోల్ బంక్ యజమాని కొత్త సురేష్, కొత్త సునీల్ ఆధ్వర్యంలో దారి వెంట వెళ్ళే దీక్షా స్వాములకు హనుమాన్ చాలీసా పుస్తకాలతో పాటు పండ్లు, మజ్జీగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, నగేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ 43వ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీవేంకటేశ్వర ఆలయ సమీపంలో జిల్లా నాయకలు శీలం వేణుగోపాల్, బీజేపీ నియోజక వర్గ నాయకులు సురభి నవీన్‌ల ఆధ్వర్యంలో పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యాంప్రసాద్‌జీ అంత్యోదయ ఆలంభన స్పూర్తితో దీన్ దయాల్ ఏకాత్మ మానవవాదం అటల్జీ అద్వానీ ద్వయంతో విస్తృతమైన పార్టీ విస్తరణ తిరుగలేని మోడీ నాయకత్వం, ఎదురులేని అమిత్‌షాజీ చాణక్యం బెదురులేని నడ్డాజీ సారథ్యంలో భారతదేశంలో కమల వికాసం, గల్లీ నుండి ఢిల్లీ దాక తెలంగాణలో ప్రత్యామ్నాయ అధికార మార్పే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ల ఆధ్వర్యంలో తెలంగాణలో బీజేపీ అధికార దిశగా సామాన్యుడే సింహాసనం చేపట్టాలని కోరుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ఆదరణ పొంది, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేసి బీజేని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి నియంత్రత్వ కుటుంబ పాలన నుండి విముక్తి కోసం తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవినీతిని అంతమోదించడానికి సాగుతున్న ఈ పోరాటంలో నేను భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మెలుమూరి రాజమురళి, సుదవేణి మహేష్‌గౌడ్, పెండెం గణేష్, మాడవేని నరేష్, రాచమడుగు శ్రీనివాస్ రావు, తిరుమలవాసు, రమేష్, వెంకటేష్, నారాయణ, రాజేష్, వెంకట్, మహేష్, సాగర్, నరేష్, శేఖర్, సంతు, ప్రవీణ్‌సింగ్, సాయిచంద్, వినయ్, శివ, అశోక్, రాజేందర్, ప్రశాంత్, రమణ,మహేష్, నవీన్, రాజేష్, బీజేపీ, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.



**మండలంలో....**

కోరుట్ల రూరల్ : మండలంలోని అయిలాపూర్, చిన్నమెట్‌పల్లి, యూసుఫ్ నగర్‌లతో పాటూ పలు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాంగౌడ్, మండలాధ్యక్షుడు పంచిరి విజయ్‌లతో పాటూ కార్యకర్తలు పాల్గొన్నారు,

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటూ 17గ్రామాల్లో బీజేపీ జెండా ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ క్రమశిక్షణ గల పార్టీయని, అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతున్నారన్నారు. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే న్యాయం అనే సిద్ధాంతాలతో పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుకు సహకరించి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాంధారీ శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, సత్యం, తిరుపతి, మారుతి, ప్రమోద్, సునీల్, రాందాస్, రమేష్, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, వినీత్, సాయి, శంకరయ్య, లక్ష్మణ్, రాజశేఖర్, అనీల్, శేషాద్రి, మహేష్, కిశోర్, రాజశేఖర్, శంకర్, అఖిల్, రాజరెడ్డి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలో గురువారం బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ... బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని తాడికల్, కొత్తగట్టు, కేశపట్నం గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట రెడ్డి, జిల్లా, మండల నాయకులు కొమురయ్య, నరేందర్, శివారెడ్డి, శ్రీనివాస్, జైపాల్, వీర అర్జున్, నరేందర్, ఇంద్రసేనా రెడ్డి, మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీకాంత్, కుమార్, నరేష్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానీయుల విగ్రహాలకు ముసుగు తొడిగిన వారిపై చర్య తీసుకోవాలి

**-- ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి జిల్లా సభ్యుడు ఎలుక ఆంజనేయులు**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహానీయులు బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ముసుగు తొడిగిన వారిపై చర్య తీసుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి జిల్లా సభ్యుడు ఎలుక ఆంజనేయులు కోరారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం ముసుగు తొలగించి పాలాభిషేకం చేసి పూలమాలలు వేయటం జరిగిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త రాజకీయవేత్త భారత పార్లమెంట్‌లో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించి ఉప ప్రధానిగా వ్యవహరించిన పూజ బాబు జగ్జీవన్ రామ్ గురించి తెలిసి కూడా ఉన్నతమైన పదవిలో ఉన్న ఆర్టీసీ కరీంనగర్ వన్ డిపో మేనేజర్ టి. ప్రణీత్ ఉద్దేశపూర్వకంగా దళిత మహానీయుల విగ్రహాలు ఇక్కడ ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో దళిత సమాజంను అవమానపరిచేలా విగ్రహానికి ముసుగు తొడిగి, తాళ్ళతో కట్టుకట్టి, దళిత జాతిని అవమానించారని ఆరోపించారు. ఆర్టిసి వన్ డిపో మేనేజర్ తో పాటు ఆయనకు



సహకరించిన సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎల్ఎండీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మాతంగి లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు కనకం రాములు, ప్రధాన కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సర్పంచ్ పిడుగు రాధసందయ్యలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలెవ్వరు కంటి సమస్యలతో ఇబ్బంది పడకూడదని ఇట్టి కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ కంటి వెలుగు ఈనెల 25వరకు కొనసాగుతుందని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోద గంగాధర్, మెడికల్ ఆఫీసర్ సమీనా, ఉప సర్పంచ్ అంజమ్మ, వార్డు సభ్యులు విజయ్, నారాయణ, దేవయ్య, లక్ష్మీ, సుమ లత, అశోక్, రైతుబంధు అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, వీఓఏలు, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామన గురువారం బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆదిరెడ్డి మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు ను అందించాలని అన్నారు. నాడు రెండు సీట్లతో మొదలై నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీగా ఆవిర్భవించింది. పార్టీ ఇంత అభివృద్ధి చెందడానికి ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారని, గుర్తు చేసి వారిని స్మరించుకోవడం జరిగింది. అధికారం కోసం ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు నర్సింహ రాజు, నరేష్, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి, సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, మారం తిరుపతి రెడ్డి, మోటం వెంకటేష్, గోపినాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం అధ్యక్షులుగా గోపతి ఎల్లయ్య విజయం

**-- సన్మానించిన విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షులు రమేష్**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల గ్రామ పెరిక సంఘం అధ్యక్షునిగా గోపతి ఎల్లయ్య గెలిచిన సందర్భంగా పలువురు వారికి అభినందనలు తెలిపి పలు సంఘాల అధ్యక్షులు వారిని సన్మనించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు విశ్వబ్రహ్మణ అధ్యక్షులు పోలోజు రమేష్ ఎల్లయ్యకు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, ఆలయ కమిటి డైరెక్టర్ చింతం వెంకటస్వామి, అప్పని కుమారస్వామి, బుద్దె కుమారస్వామి, విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షులు నాగవెల్లి ఈశ్వర్, నూతి ప్రతాప్, ప్రశాంత్, మాజీ అధ్యక్షులు నాగవెల్లి సంతోష్, శివన్న, కొమురయ్య, నారాయణ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ఆదర్శం రెడ్డిపల్లి

వీణవంక, ప్రభాత వార్త:



రెడ్డిపల్లి గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని దళిత వాడలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సహకారంతో ఇప్పటికే అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి 100 శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో మిగిలిన పనులను సైతం పూర్తి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఎంపిటిసి లక్ష్మి భూమయ్య, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, చింతల రాజయ్య, ఉగ్గి మమత, విజయ రాజు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రాజయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఉద్యోగం నుండి తొలగించడాన్ని నిలిపివేయాలి

### పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
పదవ తరగతి వార్షిక పరీక్షలలో హిందీ పేపర్ లీకేజికి బాధ్యులుగా చేస్తూ సబియా మదాహత్ అనే ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని ఆ నిర్ణయాన్ని వెంటనే పున: పరిశీలన చేయాలని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల ఆమర్‌నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండల కేంద్రంలో గల పదవ తరగతి పరీక్ష సెంటర్ నుండి హిందీ పేపర్ లీక్ కావడంలో ఇన్విజిలేటర్ ప్రమేయం లేదని, అది ముందస్తుగా వేసుకున్న పథకం ప్రకారం కిటికి




సమీపంలో కూర్చున్న విద్యార్థి, ఇన్విజిలేటర్ తన పనిలో నిమగ్నమై ఉన్న సమయం, అదును చూసి బయటి వ్యక్తికి సహకరించడం వల్ల జరిగిందన్నారు. బయటి నుండి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి గోడ దూకి మొదటి అంతస్తులో ఉన్న తరగతి గది కిటికి వద్దకు చేసుకొని రహస్యంగా పేపర్‌ని ఫోటో తీసి వాట్సప్ ద్వారా ఇతరులకు చేరవేయడం పూర్తిగా భద్రతా వైఫల్యం తప్ప మరొకటి కాదన్నారు. ఒక వేళ ఇన్విజిలేటర్ ఒకింత ఏమరుపాటుగా ఉన్నారని భావించినా, జరిగిన అట్టి పొరపాటుకు ఉద్యోగం నుండి తొలగించడం వంటి పెద్ద శిక్ష విధించడం సరికాదన్నారు. సాధారణంగా ఇన్విజిలేటర్‌లు పరీక్ష ప్రారంభమైన మొదటి అర్ధగంట విద్యార్థుల వివరాలు, సంతకాలు సరిగా ఉన్నాయా అని పరిశీలిస్తూ వారు కూడా ఓఎంఆర్ షీట్‌లపై సంతకాలు చేసే పనిలో నిమగ్నమై ఉంటారు. ఇదే సమయాన్ని అదునుగా చూసి సదరు విద్యార్థి పేపర్ లీక్‌కు పాల్పడ్డాడని అన్నారు. ఇది అనుకోకుండా జరిగిన చర్యే తప్ప ఇన్విజిలేటర్ ప్రోద్బలంతో గాని, తెలిసికాని జరిగినది కాదని తెలుస్తున్నందున ఉద్యోగం నుండి తొలగించడాన్ని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సబియా మదహత్‌ను ఉద్యోగం నుండి తొలగించడాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామన్నారు.

## రాజారాంపల్లి గ్రామంలో ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో బాజపా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పార్టీ నేతలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు గాజుల మల్లేషం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచానికి భారత దేశ విశ్వ గురువుగా మారుతుందన్నారు. ఒకప్పుడు రెండు ఎంపి స్థానాలు నుండి ఈరోజు 300 పైచిలుకు ఎంపి స్థానాలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బ్రహ్మాండమైన పరిపాలనను సాగిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికలలో చిత్తశుద్ధిగా పనిచేసే పార్టీ నాయకులను గెలిపించే దిశగా కార్యకర్తలందరూ సిద్దంగా ఉండాలని అన్నారు. అనంతరం రాజారాంపల్లి చౌరస్తాలో బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండలం అధ్యక్షుడు తంగళ్లపల్లి ప్రసాద్, దళితమోర్చా అధ్యక్షుడు నాతరి మల్లేషం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రావు హనుమంతరావు, బైక్ అండ్ రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపన గంగాచలం, మందపల్లి శ్రీనివాస్, గంధం నారాయణ, అమ్ములు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త**
జగిత్యాల జిల్లాలోని బిసి గురుకులాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అండ్ బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు డాక్టర్ తోడేటి శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒరుగంటి



భార్గవ్‌రామ్, జిల్లా కార్యదర్శి రాజయ్య, ఇతర బిసి నేతలు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**



ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంతో పాటు వివిధ గ్రామాల్లోని రామాలయాల్లో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి హనుమాన్ భక్తులు ధర్మపురి క్షేత్రానికి తరలివచ్చారు. గోదావరి స్నానమాచరించిన అనంతరం శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంతో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం కొందరు హనుమాన్ భక్తులు మాల విరమణ గావించారు. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయంలోకి రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఇందారపు రామయ్య, అర్చకుడు సిబ్బంది, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ధర్మపురికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో క్షేత్రానికి వచ్చే హనుమాన్ భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

## రాఘవపట్నం గ్రామంలో ఘనంగా బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవపట్నం గ్రామ శాఖ బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతులు గంగారాం, మండల కార్యదర్శి అనసూరి చరణ్, బూత్ అధ్యక్షులు అంకం రాందాస్, బుర్ర తిరుపతి(ముంబై), సీనియర్ నాయకులు ఉట్కూరి సత్యనారాయణ రెడ్డి, సింగిరెడ్డి జీవన్‌రెడ్డి, వెంగల్‌దాస్ జలేంధర్, పురెల సత్తయ్య, సింగిరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి, వెల్మల శ్రీపాల్‌రెడ్డి, కాళ్ల ఆంజనేయులు, ఏలేటి మధుకర్ రెడ్డి, సిరవేని మహేష్, తిప్పర వేణి రాకేష్, పొరండ్ల వెంకటేష్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

**ధర్మపురి, ప్రభాతవార్త :**



కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బ్రాహ్మణ సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్‌లోని రేకుర్తి ఆసుపత్రి వైద్యుల సహకారంతో వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 40 మందికి మోతె బిందు సమస్యలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించగా వారికి ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించేందుకు ఉచిత వాహనాలు ఏర్పాటు చేసి కరీంనగర్‌లోని రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిర్వహించిన అనంతరం తిరిగి ధర్మపురికి వాహనాల్లో తిరిగి తీసుకువస్తామని లయన్స్ క్లబ్ బాధ్యులు తెలిపారు. వైద్య శిబిరం అనంతరం భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందారపు రామకృష్ణ, కార్యదర్శి పైడి మారుతి, కోశాధికారి సిరువ రాజయ్య, సాయని సత్తన్న, డిసి మెంబర్ జక్కు రవీందర్, లయన్స్ క్లబ్ బాధ్యులు ఇందారపు రాంకిషన్, జక్కు దేవేందర్, రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్, కట్ట శ్రీహరి, వొజ్జల మోహన్, పెద్ది శివ, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, మనోహర్‌రావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రావుపేటలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**వెల్గటూర్,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలో మాజీ ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ పొనుగోటి విజయరంగారావు సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ధర్మపురి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను పొనుగోటి విజయరంగారావు బుధవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తమ సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ యువత చెడు మార్గంలో వెళ్లకుండా భవిష్యత్ కార్యాచరణతో ముందుకెళ్లాలని సర్పంచ్ కొమురయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగే రాజయ్య, మండల బిసిసెల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్, గ్రామ బిసి సెల్ అధ్యక్షుడు నైనాల మల్లారెడ్డి, పార్టీ యూత్, ఆలయ చైర్మన్ నైనాల అజయ్, మాజీ ఆలయ చైర్మన్ పుదరి రమేష్, కంచెట్టి రాజేందర్, మొకెనపల్లి బాబు, ఎట్టం తిరుపతి, పులి ప్రశాంత్, టోర్నమెంట్ నిర్వాహకులు వెంకటేష్, వెంకటస్వామి, ప్రకాష్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు

**వెల్గటూర్,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో ఏప్రిల్ 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఇటీవల ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బుధవారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ ఉత్సవ కమిటీ అభినందించారు. ఈనెల 14న హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ,జయంతోత్సవాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జూపాక కిరణ్, కుషనపల్లి రవి,



అల్లునూరి సత్యం, కుషనపల్లి రాజేందర్, తరాల తిరుపతి, గౌరు తిరుపతి, చిలువేరి తిరుపతి, చొప్ప దండి ప్రశాంత్, కుషనపల్లి దుర్గయ్య, తాళ్లపల్లి సత్య నారాయణ, పాల్గొన్నారు.

## మెటుపల్లి వార్త

# డివిజన్‌లో వైభవంగా హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం

వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉదయం వేళల నుంచే పురోహితులు వేదమంత్రోచ్చరణాల మధ్య హనుమాన్ స్వామికి అభిషేకము, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష పరులు హనుమాన్ చాలీసా పఠించారు. కాగా కాశీబాగ్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి జన్మదినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, హానుమాన్ దీక్షపరులు, భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మెట్‌పల్లి మండలంలో...**

హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో, పలు ఆలయాల్లో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. కాగా మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి



హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హానుమాన్ స్వాములు, భక్తులు హాజరై హానుమాన్ స్వామికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి జన్మదినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, హానుమాన్ దీక్షపరులు, భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో, పలు ఆలయాల్లో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. కాగా మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులోని హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హానుమాన్ స్వాములు, భక్తులు హాజరై హానుమాన్ స్వామికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి జన్మదినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, హానుమాన్ దీక్షపరులు, భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

హనుమాన్ జన్మదినోత్సవాన్ని



పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో, పలు ఆలయాల్లో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. అలాగే హానుమాన్ స్వాములు, భక్తులు హాజరై హానుమాన్ స్వామికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి జన్మదినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, హానుమాన్ దీక్షపరులు, భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాఘవపేట పరీక్ష కేంద్రం వద్ద ఎంపి దిష్టిబొమ్మ దహనం

### -దహనం చేసిన పదవ తరగతి విద్యార్థులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రాఘవపేట గ్రామంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద ప్రశ్న పత్రం లీకేజికి పాల్పడిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు గురువారం దహనం చేశారు. ఈ మేరకు విద్యార్థులు మాట్లాడుతూ పేపర్ లీకేజికి పాల్పడి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరికాదని ఎంపి సంజయ్‌పై పిడియాక్ట్ కేస్ పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్‌ఎస్‌వి నాయకుడు బైరి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తమ స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం అభం శుభం తెలియని పదవ తరగతి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం బాధ్యతయుతామైన పదవిలో ఉన్న ఎంపి సంజయ్‌కి తగదని ఇట్టి చిల్లర పనులను పాల్పడిన ఎంపి బండి సంజయ్‌ని ఎంపి పదవికి అనర్హుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు కిరణ్మయి, మహేంధర్, శ్వేత, లక్ష్మి, లత, మహేంధర్, బిఆర్‌ఎస్ నాయకులు నత్తి నర్సయ్య, బైరి రాకేష్, గ్రామశాఖాధ్యక్షుడు ఎడ్ల వెంకట్, మహేష్, కళ్యాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో దాము ఇంటి ఆవరణలో బిజెపి జెండా గురువారం ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం వందలాది మంది నిరంతర కార్యకర్తలుగా ఉండి దేశంలో కమ్యూనిస్ట్ భావాలను ఎదురించి పార్టీ కోసం వందలాది మంది ఆత్మ బలిదానాల మీద నిలబడిన పార్టీ బిజెపి అని తెలిపారు. దేశంలో 1980లో కేవలం ఐదుగురితో ఏర్పడినటువంటి బిజెపి పార్టీ ఈరోజు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది కార్యకర్తలను కల్గినటువంటి పార్టీగా అవతరించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ నియంత్రత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, నాయకులు శీలం వేణు, సునీత వెంకట్, సురభి నవీన్, గంప శ్రీను, ఇల్లెందుల కృష్ణమాచారి, సుంకె ఆశోక్, నర్సయ్య, గుంటుక సదాశివ్, బిజెవైం నాయకులు దొనికెల నవీన్, బద్ద గంగాధర్, ఇల్లెందుల కృష్ణమాచారి, మద్దెల లావణ్య, రఘు, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, పుల్ల సౌజన్య, విజయ్, తోకల సత్యనారాయణ, అనిల్, తిరుమల్‌శెట్టి, కాదస్తు శ్రీనివాస్,

## మెట్‌పల్లికి చేరిన మాజీ ఎమ్మెల్యే పార్థీవదేహం

### -నేడు అంత్యక్రియలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ బుధవారం హైదరాబా ద్‌లోని తన స్వగృహంలో



గుండెపోటుతో మృతి చెందగా ఆయన పార్థీవ దేహం బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి మెట్‌పల్లికి చేరుకుంది. గురువారం అభిమానుల, నాయకుల, శ్రేయోభిలాషుల సందర్శనార్థం పార్థీవదేహన్ని మెట్‌పల్లిలోని ఆయన నివాసంలో ఉంచారు. కాగా ఆయనను విగతజీవిగా చూడటంతో అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. నేడు పట్టణంలోని వెంకట్రావుపేటలో అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించనున్నారు.

**పార్థీవదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన కోరుట్ల ఎమ్మెల్యే దంపతులు...**

మెట ్పల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పార్థీవదేహాన్ని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచగా గురువారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు -సరోజన దంపతులు కొమొరెడ్డి రాములు పార్థీవదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కొమొరెడ్డి రాములు సతీమణి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్కను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్ చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, నాయకులు సత్యనారాయణ, ఎంపిపి మారు సాయిరెడ్డి, తదితరులున్నారు.



**నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెలే ్య...**

మెట ్పల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పార్థీవదేహాన్ని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కొమొరెడ్డి రాములు పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పి వైస్‌చైర్మెన్ హరిచరణ్‌రావు, కథలాపూర్ బిఆర్‌ఎస్ నాయకులున్నారు.

**నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్సీ...**

మెట ్పల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పార్థీవదేహాన్ని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచగా గురువారం జగిత్యాల జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొమొరెడ్డి రాములు పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

**ని వా ళు ్ల ల ర్పిం చి న రామగుండం పోలీస్ కమీషనర్...**

మెట్పల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పార్థీవదేహాన్ని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచగా గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ రెమో రాజేశ్వరి మాజీ ఎమ్మెల్యే పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



**నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు..**

మెట ్పల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పార్థీవదేహాన్ని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచగా టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు, కాంగ్రెస్ నాయకులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆధికారులు మాజీ ఎమ్మెల్యే పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చౌలమద్దిలో ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో భారతీయ జనతా పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా బూత్ అధ్యక్షుడు సంజీవ్‌తో కలిసి బిజెపి నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్ గురువారం బిజెపి జెండాను ఆవిష్కరించారు. అలాగే జగ్గాసాగర్‌లో బూత్ అధ్యక్షుడు బుద్దే లింగంతో కలిసి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర పార్టీ సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి నియంతృత్వ కుటుంబ పాలన నుండి విముక్తి కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కొసం అవినీతిని అంతమోందించడానికి సాగుతున్న పోరాటంలో నేను భాగస్వామిని అవుతానని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, , నాయకులు బోగ గంగాధర్, దువ్వ శ్రీనివాస్, డబ్బా రమేష్, తోపారపు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు వాషింగ్ ప్లాంట్ ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల ఆర్టీసి డిపోలో బస్సు వాషింగ్ ప్లాంట్‌ను గురువారం కరీంనగర్ జోన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపోను పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ఆర్టిసి చేపడుతున్న విన్నూత కార్యక్రమాలను వివరించారు. సంస్థ అదాయంలో అధిక భాగం ఇందనంపై ఖర్చు చేయడం



జరుగుతున్నందున ప్రభుత్వం ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. డిపో లాబాలలో రావడానికి కారణమైన సిబ్బందిని ప్రశంసించారు. వేసవికాలంలో ప్రయాణికుల సౌకర్యాం వాటర్ కూలర్‌లను బస్టాండ్‌లలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూంరెడ్డి, యుగందర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజేపి అవిర్భావ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిదిలోని 10వార్డులో బిజేపి ఫ్లోరు లీడర్ బొల్గం నాగరాజు అద్వర్యంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎందరో మహనీయిల కృషితో భారతీయ జనతా పార్టీ నెలకొల్పడిందని, నరేంద్రర్ మోడి నేతృత్వంలో బిజేపి ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిని పొందిందని అన్నారు. దేవ సమగ్ర అభివృద్దే బిజేపి లక్ష్యమని రాబోవు రోజుల్లో దేశమంత భారతీయ జనత పార్టీ జెండా ఎగరబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల పర్శరాముల, శేఖర్, శ్రీను, సురేష్, దేవయ్య, పర్శరాములు, శంకర్, తిరుపతి, బాలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## - ఓబిసి వారోత్సవాలు

పట్టణంలో బిజేపి ఓబిసి వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఓబిసి అవిర్భావ వారోత్స వ సందర్భంగా బిజేపి నాయకులు జెండాను అవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పల్లె, పల్లెకు, ఇంటింటికి ఓబిసి ప్రచారం నిర్వహించడం జరగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 14వరకు ప్రధాని నరేంద్ర మోడి బీసిలకు చేకుర్చిన ప్రయెజనాలను ఇంటింటికి తిరిగి వివరించడం జరుగుతుందని, కరపత్రాలను పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి పట్టణ అధ్యక్షుడు మైసయ్య, మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడేపు రవీందర్, పట్టణ బిజేపి అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, అంకారపు రాజు, నరహరి, శీలం రాజు, గుండెల్లి వేణు, ప్రతాప్, మహేష్, ప్రవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం..

## -రామనాస్మరణతో మర్మోగిన ఆలయ ప్రాంగణం

కోనరావుపేట, ప్రభాతవార్త

శ్రీరాముని నామస్మరణల మధ్య రథోత్స వ వేడుకలు వైభవంగా నిర్వహించారు. గురువారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో బ్రహ్మోత్స వంలో భాగంగా రథోత్స వ వేడుకలను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయమైనా శ్రీ సీతారామస్వామి ఆలయంలో రథం పై ఉత్స వమూర్తులను ఆశీనులను ు చేసి గుంటి హనుమండ్లా ఆలయం వరకు డీజే పాటలు, భక్తుల భజన సంకీర్తనల మధ్య మహిళలు, యువకులు, శ్రీరామాంజనేయ దీక్షపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ స్వామివార్లను తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ సిరిగిరి రాములు, ఇంచార్జ్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, ఆలయ అర్చకులు కృష్ణ, లక్ష్మన్, భక్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఓదేలుకు అంగన్వాడి సిబ్బంది సన్మానం

రామగిరి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

మండలంలోని నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్‌ను కార్యదర్శి సంతోష్‌లను శాలువాలతో అంగన్వాడి సిబ్బంది ఘనంగా గురువారం సన్మానించారు. వివరాల్లోకి వేళ్ళితే గ్రామ పంచాయితీకి జిల్లా స్థాయిలో, అదే విధంగా రాష్ట్ర స్థాయిలో ఇటీవలే అవార్డులను అందుకున్నారు. ఈక్రమంలో తమ గ్రామంకు అవార్డులు రావడం సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్ చేస్తున్న అభివృద్ధికి గుర్తింపులని పలువురు అంగన్వాడి సిబ్బంది ఈసందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా మరింతా గ్రామా అభివృద్ధిని చేస్తూ మరిన్నీ అవార్డులను గ్రామ పంచాయితీకి తీసుకురావాలని ఆంకాక్షించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులున్నారు.

# ముస్లిం సోదరులకు పంపిణీకి రంజాన్ కానుకలు సిద్ధం

## - మంథని తాహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కానుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకోసం వారి కుటుంబాల కోసం రంజాన్ పండుగ సందర్భంగా పంపిణీ చేసే కానుకలు గురువారం మంథని తాహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గానికి సంబంధించిన ముస్లింలకు రంజాన్ కానుకలను ప్రభుత్వం పంపిణీకి ఏర్పాట్లు చేసిందన్నారు. దీనిలో భాగంగా మంథని నియోజకవర్గానికి 1500 వరకు కానుకలు వచ్చాయని వీటిని మండలాల వారిగా మసీదు కమిటీ సభ్యులతో మాట్లాడి వారికి త్వరలోనే అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ గిరి, సిబ్బంది త్రిజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమయపాలనపై ప్రత్యేక చర్యలు

రామగిరి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జీయం కార్యయలంలోని ఉద్యోగుల సమయపాలనపై జీయం టీవి రావు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఉదయం ఉద్యోగులు విధుల హాజరుకు యాజమాన్యం నిర్దేశించిన సమయంకు హాజరయ్యేలా ఆదేశించినట్టు సమాచారం. దీంతో ఉదయం విధులకు హజరయ్యే సమయంకు ప్రధాన గేటు వద్ద ప్రత్యేకంగా ఎస్ఎంపిసి సిబ్బందితో ఉద్యోగుల సమయంను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో నిత్యం కార్యలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు సమయంకు హాజరైతున్నారు. ఈక్రమంలో కార్మికులకు జీయం కార్యలయం నుంచి అందాల్సి న, అందిచాల్సి న వివిధ సంక్షేమ పథకాలు, తదితర కార్మిక పనులు వేగంగా జరుగడంకు ఈ సమయపాలన దోహదపడతుందని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఈ నిర్ణయం తీసుకున్న ఆర్జీ3 ఏరియా జీయం తన్నీరు వెంకటేశ్వరరావు (టీవీ రావు)కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.




# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయలలో ప్రత్యేక అలకరణలతో హోమాలు పూజలు నిర్వహించారు. భక్తులు, హనుమాన్ స్వాములతో దేవాలయలు కిటాకిటాలడయి. పాత హనుమాన్ అలయం, పెద్ద బజర్, పద్మనగర్, శాంతినగర్, బివైనగర్, గణేష్ నగర్, దేవాలయలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శాంతినగర్ అలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ హజరయ్యరు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ కమిటి సభ్యులు పాటి రాజు శాలువతో ఘనంగా సత్కరించారు. 22వార్డులో హనుమాన్ అలయంలో ప్రత్యేక పూజలు 22 వారు కౌన్సిలర్ కల్లూరి లత మధు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కామ్రెడ్ రణదీవె ఆశయాలను కొనసాగించాలి

## - సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు గణేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త



కార్మిక ఉద ్యమనాయకునిగా అనేక పోరాటాలు చేసిన సిఐటియు అఖిలభారత వ్యవస్థాపక అద్యక్షుడు కామ్రెడ్ రణదీవె ఆశయాలను ప్రతిఒక్క కారి ్మకుడు కొనసాగించాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ తెలిపారు. గురువారం మంథనిలో సిఐటియు ఆధ్వర్యంలో కామ్రెడ్ రణదీవె వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి కార్మికవర్గాన్ని ఏకతాటిపైన నడిపించిన వ్యక్తి అన్నారు. ఆయన వర్ధంతి స్ఫూర్తితో సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 6నుండి 14వరకు రా ష్ట్ర కమిటి సామాజిక క్యాంపెన్‌కు పిలుపునిచ్చిందన్నారు. దీనిలో భాగంగా బస్తీల్లో, వాడల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యాయనం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాపు, రవి, కార్మికులు రాజయ్య, గట్టయ్య, రాజేశ్వరి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం.. ప్రమాదకాలం



- పిల్లలు జర భద్రం..
- తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి
- సమీపిస్తున్న పాఠశాలలకు సెలవులు
- ముందు జాగ్రత్తతో ప్రమాదల నివారణ

కోనరావుపేట,ప్రభాతవార్త:ఎండాకాలం వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో భయం పరుగుపెడుతుంది. మరి కొద్ది రోజుల్లో విద్యార్థుల పాఠశాలలకు సెలవులు రానున్నాయి. పిల్లల్ని పాఠశాలల పున:ప్రారంభం అయ్యే వరకు అరచేతిలో ప్రాణం పెట్టుకోని, వారి కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే పాఠశాలలకు వెళ్లిన సమయంలో ఉపాధ్యాయుల సంరక్షణలో పిల్లలు ఉండగా,చదువుతో బిజీగా ఉన్న విద్యార్థులు ఇతర అటల వైపు కన్నెత్తి చూసే సమయం లేకుండా పోతుంది. కానీ పాఠశాలలకు సెలవులు రావడంతో రెక్కలు వచ్చిన పక్షి గూటి నుంచి బయటకి వచ్చి ఎగిరినట్లు, విద్యార్థులు కూడా సెలవులు రావడంతో వారికి స్వేచ్ఛ దొరికినట్లు స్నేహితులతో కలిసి బయటకు వెళ్లడం, ఈత సరదాలకు పాల్పడడం, ద్విచక్రవాహనాల పై దూర ప్రాంతాలకు వెళ్లడం లాంటి పనులకు పాల్పడుతుంటారు. నిత్యం సెల్‌ఫోన్‌లో బిజీ బిజీగా గడపడం లాంటి పనులు చేస్తుంటారు. చెడు వ్యవసానలకు పోకుండా, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా, వారి పై తల్లిదండ్రులు ఒక కన్ను వేసి ఉండాలి. పిల్లలన్ని ఎంత కంట్రోల్‌లో పెట్టుకుంటే, ప్రమాదాలను అంత తల్లిదండ్రులు అదుపులో పెట్టుకున్నట్లు ఉంటుంది.

**సెలవులు ఇళ్లలో విషాదం కాకూడదు..:** పాఠశాలలకు సెలవులు ప్రకటించనున్న నేపథ్యంలో పిల్లలను ఎప్పటికప్పుడు సంరక్షణలో తల్లిదండ్రులు ఉంచుకోవాలి, ఏదైనా ప్రమాదం వాటిల్లితే, వారి ఇళ్లలో విషాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు పిల్లలను గారాబం చేసినప్పటికి, హద్దులు దాటకుండా ఉండేలా చూసుకోవాలి. స్నేహితులతో కలిసి వెళ్లుతున్న సమయంలో ఎక్కడికి వెళ్లుతున్నారు..ఎందుకు వెళ్లుతున్నారు.. ఎంత సమయానికి ఇంటికి తిరిగి వస్తారనే సమాచారంను అడిగి తెలుసుకోవాలి.. అప్పుడే పిల్లలలో కాసంత భయం, జాగ్రత్తలు తీసుకుంటారు.

**ఇతర గ్రామాలకు వెళ్లేతే..:** పాఠశాలలకు సెలవులు దొరకడంతో ఇతర బంధువుల, అమ్మమ్మల గ్రామాలకు పిల్లలను పంపిస్తుంటాం. కానీ అక్కడ వారి ప్రేమ ఎక్కువ ఉండడంతో పిల్లలను బయటకు పోకుండా అదుపు చేయలేకపోతారు. అప్పుడే తోటి స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్న కుంటలు, చెరువుల్లోకి సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు.గత యేడాది క్రితం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ శివారులో కుంటలోకి ఈత కోసం వెళ్లి ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు బలి తీసుకున్నారు. అదేవిధంగా బైక్‌లు నడపరాకున్నా..చాటు మాటుగా బైక్‌లు తీసుకోని బయటకు వెళ్లి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. కార్లు కూడా సైతం డ్రైవ్ చేయడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అందుకే ఎండాకాలం సెలవుల్లో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అదేవిధంగా రోజంతా పిల్లలు సెల్‌ఫోన్‌లతో గడుపుతుంటారు. వాటి పైనా కూడా తల్లిదండ్రులు కన్నేసి ఉంచాలి. ఎందుకంటే కరోనా సమయంలో ఆఫ్‌లైన్ క్లాస్‌లు లేక ఆన్‌లైన్ క్లాస్‌లు ఉన్న సమయంలో సెల్‌ఫోన్‌లో ఎలాంటి ఆప్‌లు ఉన్నాయనే పక్కా సమాచారం పిల్లల వద్ద ఉన్నాయి. దీంతో ఆన్‌లైన్ గేమ్‌లు,చెడు వ్యవసానాలకు దారితీసే ఆప్‌లు ఉంటాయి కాబట్టి పలు జాగ్రత్తలు తీసుకోవాలి.అంతేకాకుండా పిల్లలంతా కలిసి బయటకు వెళ్లుతామంటే నిలువరించాలి. ఎందుకంటే ప్రస్తుతం గంజాయి,మాదక ద్రవ్యాలు,మద్యం,సిగరేట్ అలవాట్లు చేసుకునే ప్రమాదం ఉంది. పిల్లల్ని ఈ ఎండా కాలం ముగిసి, పాఠశాలు ప్రారంభం అయ్యేవరకు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధను తల్లిదండ్రులు కనబరిచి, విషాదాలను తమ ఆకిలిలోకి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రుల పైనా ఉంది.

# బండి సంజయ్ అంటే బిఆర్ఎస్ భయపడుతుంది

- అందుకే అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయించారు
- అరెస్ట్‌లకు, జైలులకు బిజెపి భయపడదు
- భాజాపా నైతిక విలువలకు కట్టుబడి ఉంటుంది
- పెద్దపల్లి జిల్లా భాజాపా అధ్యక్షుడు రావుల రాజేందర్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అంటే టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు గజగజలాడుతున్నారని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు రావుల రాజేందర్ ముదిరాజ్ అన్నారు. ఆయన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యాక మొట్టమొదటిసారిగా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గురువారం మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి సంజయ అంటే నిద్ర కూడా పోవడం లేదని చమత్కారంగా మాట్లాడారు. ఎందుకంటే ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పార్టీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని తీవ్రంగా విమర్శించారు. భాజాపా నైతిక విలువలకు కట్టుబడి ఉండే రాజకీయ పార్టీ అని రాజేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపికి స్వాగతం పలుకుతున్నారని, ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన ప్రజలు భాజాపాకు పట్టం గట్టడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని రాజేందర్ తెలిపారు. అందుకే బిఆర్ఎస్ పార్టీ బండి సంజయ్‌ను ఎదుర్కొలేక అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయించి జైలులో పెట్టించారని, ఇదంతా ఎటు తిరిగి బండ ఇసంజయ్, బిజెపి పార్టీకి లాభం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రేపు జరిగే న్యాయ పోరాటంలో బిజెపి నూటికి నూరు శాతం విజయం సాధిస్తుందని అన్నారు. ప్రజలు కూడా అదేవిధంగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. నూతన అధ్యక్షులుగా నియామకం అయిన రావుల రాజేందర్ బుధవారం జరగాల్సిన ఆయన అభినందన సభ, బిజెపి ర్యాలీ వాయిదా పడిందని, ఈ రోజు కూడా ఎలాంటి అభినందనలు లేకుండా సాదా సీదాగా అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకొని పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఆయన ఉన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు రావుల రాంనాథ్, పి.మల్లికార్జున్, పిడుగు క్రిష్ణ, ఆరుముళ్ల పోచం, సొమారపు లావణ్య అరుణ్ కుమార్, దుబాసి లలితా మల్లేష్, కాసిపేట శివాజీ, మహేష్, మామిడి రాజేష్, మాతంగి రేణుక, జక్కుల నరహరి, గోవర్దన్ రెడ్డి తదితరులున్నారు.

# బిజెపి కో హటావో... దేశ్ కో బచావో

- ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిజెపి కో హటావో... దేశ్ కో బచావో... అని, బిజెపిని తరిమికొడితేనే దేశానికి దరిద్రం వదులుతుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ పెద్దపల్లి నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు బిజెపి కో హటావో -దేశ్‌కో బచావో పేరుతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించాలని, పార్టీని ప్రతి గడపకు చేర్చాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కమిటీని వేశారు. జిల్లా కమిటీ కన్వీనర్‌గా తాండ్ర సదానందం, కో కన్వీనర్‌గా కడారి సునీల్, కోశాధికారిగా కొడెం స్వామిని నియమించారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్దన్, పల్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లె గట్టయ్య, రాకేష్, పెర్క సతీష్, చంద్రగిరి ఉదయ్, పూసాల రమేష్, కుమార్, బాలసాని లెనిన్, బండారి సదానందం, దేవునపల్లి శంకర్, ఈదునూరి ప్రేమ్ తదితరులున్నారు.

# స్టడీ సర్కిల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- నిరుద్యోగుల పాలిట వరం స్టడీ సర్కిల్
- ఎడ్యుకేషన్ హబ్‌గా జగిత్యాల - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** స్టడీ సర్కిల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,ఉన్నత ఉద్యోగాలు సాధించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ 5 నెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ కార్యక్రమం (2వ బ్యాచ్) పూర్తి చేసుకోగా ఫేర్ వెల్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను కోరగానే మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషితో ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 11వ బిసి స్టడీ సర్కిల్ జగిత్యాల జిల్లాకు రావడం జరిగిందని,మంత్రి గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు అని అన్నారు.ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల కోసం రూ.15 లక్షలతో రన్నింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరిగిందని,ఎవరు దొంగలించలేనిది విద్య ఉన్నత ఉద్యోగా సాధన ద్వారా సమాజంలో గౌరవం వస్తుందని,ఒక కోటి రూపాయలతో లైబ్రరీ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు.జగిత్యాల నియోజకవర్గానికి 5 జూనియర్ కాలేజీలు,ఒక డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.నర్సింగ్ కాలేజీ,మెడికల్ కాలేజి ఏర్పాటు చేయడం ద్వారా జగిత్యాల ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారిందని అన్నారు.

**పేపర్ లీకేజ్ అనేది చాలా బాధాకరం..:** నిరుద్యోగులు,యువతను ఆగం చేసే విధంగా కొందరు ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, కౌన్సిలర్ ఆరుముల్ల నర్సమ్మ,స్టడీ సర్కిల్ డైరెక్టర్‌లు శ్రీకాంత్, నరేష్, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు అరిఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డ్ అందుకున్న సరిగొమ్ముల మనోహర్

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత సంఘాల నాయకులు చేసిన నిరంతర పోరాటాలను గుర్తించి ఇచ్చే దళిత రత్న అవార్డ్‌ను ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన సరిగొమ్ముల మనోహర్ అందుకున్నారు. చిన్నతనం నుండే భారతదేశ స్వతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ మహాత్మ జ్యోతిరావు, సావిత్రీబాయి పూలే, రాజ్యాంగ ప్రధాత బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌ల ఆలోచన విధానాలతో వారి త్యాగాలకు ఆకర్శితులై వారి స్ఫూర్తితో నాటి నుండి నేటి వరకు దళితులు బడుగు బలహీన వర్గాలకు చెందిన బహుజనుల పట్ల జరుగుతున్న అన్యాయాలను, వారిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎదురు నిలబడి పోరాటం చేస్తున్న దళిత నాయకుడైన మనోహర్ ప్రస్థానాన్ని గుర్తించిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మానాల రాజేశ్వరరావు, బీఎల్ రమేష్, ఇటుక రాజుల అధ్యక్షతన ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని దళిత బహుజనుల పట్ల కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు పోరాడతానని హామీ ఇచ్చారు. నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ అవార్డును ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటీకి ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలను తెలిపారు.



# ప్రజలకే మేము జవాబుదారితనం

- కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశాం
- బహిరంగ చర్చకు మేము సిద్ధమని ప్రతి సవాల్
- ఎమ్మెల్యే 54 మంది రిక్షా కార్మికులను పర్మినెంట్ చేయించారు
- తేల్చి చెప్పిన నగర మేయర్, డిప్యూటీ మేయర్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** తాము ఎవరికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజలకే జవాబుదారితనంగా ఉంటామని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయంగా లబ్ధి పొందాలని ఉద్దేశ్యంతో తమ పార్టీపై బురదజల్లేందుకు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని లేని పోని విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కోర్టు, మెడికల్ కాలేజీ, సబ్ రిజిస్టర్ ఆఫీసర్, సబ్ ట్రెజరీ ఆఫీస్ ఎమ్మెల్యే కృషి ఫలితంగాన వచ్చాయని గుర్తు చేశారు. ప్రతీ డివిజన్‌లో రూ.కోటి రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు అసత్యప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్లలో జరిగిన అభివృద్ధిపై తాము ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ఎమ్మెల్యేతో తాము చర్చకు వస్తామని ప్రతి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే రిక్షా కార్మికుల గౌరవ అధ్యక్షులగా ఉండి 54 మందిని పర్మినెంట్ చేయించారని తెలిపారు. మంచినీటిపై రాద్ధాంతం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి హయాంలో రెండు టిఎంసిల నీటిని హైదరాబాద్‌కు తరలించుకుపోయినప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. ఈ విషయంపై తమను ప్రశ్నించే నైతిక హక్కు ఆ పార్టీ నాయకులకు లేదని అన్నారు. జిహెచ్‌ఎంసిలో కార్మికులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ కూడా ఇవ్వాలని అడగడం సరికాదని అన్నారు. జీవన ప్రమాణాలకు అనుగుణంగా వేతనాలు ఉంటాయని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను గానీ, తమ పార్టీ నాయకులను గానీ అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కృష్ణవేణి, దొంత శ్రీనివాస్, కన్నూరి సతీష్ కుమార్, కవితా సరోజిని, నాయకులు మూల విజయారెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, జెవి రాజు, బొడ్డు రవీందర్, తానిపర్తి గోపాల్ రావు, సంజీవ్ తదితరులున్నారు.

## విద్యారంగ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం



**జగిత్యాల,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషను కలిసి ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై వినతిపత్రం సమర్పిస్తూ చర్చించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావు,రాష్ట్ర సహాధ్యాక్షులు ఆయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఒడ్నాల రాజశేఖర్ పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగులకు అవమానాలు..?




**రామగిరి, ఏప్రిల్ ౦౬, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జీయం కార్యలయంలో ఉన్న వివిధ శాఖల మహిళ ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయితే ఆయా శాఖలోని ఒకరిద్దరు మహిళ ఉద్యోగుల పట్ల ఒకరిద్దరు వారిపై ఉన్న వారు మహిళల ఉద్యోగులు అని చూడకుండా వివిధ పనుల విషయంలో తదితర వాటిల్లో అవమానించడంతో కించపరిచే విధంగా... ప్రవర్తిస్తున్నారని ఒకరిద్దరు మహిళలు ఇటీవలే కన్నీరు పెట్టుకున్నట్టు కార్యయలంలోని కొందరు ఉద్యోగులు గుసగుసలాడుతుంటున్నారు. అయితే ఒకరిద్దరు మహిళ ఉద్యోగులు వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పై అధికారులకు చెబితే విచారణలంటూ బయటకు పొక్కడం జరుగుతుందని పరువు పోతుందని చెప్పుకోలేకా ఆందోళన చెందుతున్నారని సమాచారం. అయితే దీంతో ఒకానొక్క సమయంలో వారి మనోభావాలు దెబ్బతిన్న క్రమంలో ఒకరిద్దరు మహిళ ఉద్యోగులు తమకు ఆత్మ మిత్రులైనా వారి వద్ద తమకు విధుల నిర్వహణ సమయంలో కలుగుతున్న అసౌకర్యం (అసభ్యకరంగా) కించపరిచే విధంగా..? తదితర విషయాలను వివరిస్తూ కన్నీరు మున్నీరైతున్నారని విశ్వసనీయ సమాచారం. అయితే ఈవ్యవహారం పక్కన ఏరియాల్లో జరిగిన ఘటన వలే తీవ్రస్థాయిలో కాకుండా సంబంధిత అధికారులు ఏ..ఏ శాఖలో జరిగిదో.? గుర్తించి మహిళ మానోభావాలు దెబ్బతినేలా ప్రవర్తిస్తు ఒకరిద్దరు పై వారిని గోలేటి, కైరిగూడలాంటి దూర ప్రాంతాలకు బదిలీలు చేసి మహిళ ఉద్యోగుల మానోభావాలు దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు యూనియన్ల నాయకులు, కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే దీనిపై ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పోద్దారును వివరణకు సంప్రదించగా తమ దృష్టికి పై విషయం రాలేదని, తమ దృష్టికి వస్తే సహించేది లేదన్నారు. అలాగే ఎవరికైనా, ఎప్పుడైనా ఇబ్బందులను ఎవరైన కలిగిస్తే తమ దృష్టికి నేరుగా తీసుకొస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా మహిళ ఉద్యోగులు పెరుగుతున్న క్రమంలో వారి సంఖ్యను దృష్టిలోకి తీసుకొని వారికి ప్రత్యేకంగా రెస్టు రూం తోపాటు తదితర వసతులకు కల్పనకు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా రెస్టు రూం నిర్మాణం పనుల ప్రారంభమన్నారు.

## రామగుండం ప్రజలు అవకాశం ఇచ్చేలా ఆశీర్వదించాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ ప్రజలు ఈసారి జరుగనున్న ఎన్నికల్లో తనకు అవకాశం ఇచ్చేలా ఆశీర్వదించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆంజనేయ స్వామిని వేడుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా 39వ డివిజన్ గౌతమీనగర్‌లో హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజల సమస్యలు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన సాయశక్తుల పోరాటాల రూపంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డకు తనకు అవకాశం కల్పిస్తే రామగుండంను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలపడమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామితోపాటు పలువురు నాయకులున్నారు.

# అసమర్ధ పాలనను నిలదీస్తే బండి సంజయ్ అక్రమ అరెస్టు

- లిక్కర్ స్కాం, పేపర్ లీకేజీల నుండి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర
- బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అసమర్ధ పాలనను బిజెపి అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ నిలదీస్తే జవాబు చెప్పే ధైర్యం లేక లిక్కర్ స్కాం, పేపర్ లీకేజీల నుండి ప్రజల దృష్టి మళ్లించటానికే రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని బిజెపి రాష్ట్ర అద్యక్షుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. గురువారం మంథని లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు బిజెపి పార్టీ పుంజుకుంటూ అధికారం చేజిక్కించుకునే స్థాయికి ఎదగటంతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటిలో పూర్తిగా విఫలమై ప్రజల నుండి తిరస్కారం అవుతుందని భావించిన కెసిఆర్ బిజెపి నాయకులపైన తప్పుడు కేసులుపెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆయన అరోపించారు. రాష్ట్రంలో రజాకార్ల పాలను మరిపించే విధంగా కెసిఆర్ పాలన ఉందని దీనిలో భాగంగానే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేసి రాక్షసానందం పొందుతున్నాడని ఆయన అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతో, విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. గ్రూప్ పరీక్షపత్రాలు, పదవతరగతి పరీక్ష పత్రాలు లీక్‌చేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన దోపిడీ దొంగల మాదిరిగా ఉందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన విధంగా బుద్ధిచెప్పటం ఖాయమన్నారు. బండి సంజయ్‌పైన పెట్టిన తప్పుడు కేసును వెంటనే ప్రభుత్వం ఎత్తివేసి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బూత్‌స్వశక్తి కరాన్ అభియాన్ నియోజకవర్గ ఇంఛార్జి చిలువేరి సతీష్, సీనియర్ నాయకుడు కొండపాక సత్యప్రకాశ్, రాపర్తి సంతోష్, భోగోజు శ్రీనివాస్,పోతరవేన క్రాంతికుమార్, రేపాక శంకర్, మల్లేశ్, బొల్లంపల్లి లక్ష్మణ్, ఎడ్ల సాగర్, దేవేందర్, పార్వతి విష్ణు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ఈనెల 14న ఘనంగా నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలంలోని అంబేద్కర్, దళిత సంఘాల నేతలతో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించి ఘన నివాళులు అర్పించాలని కోరారు. అదే విధంగా హైదరాబాద్‌లో జరిగే 125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, అంబేద్కర్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గౌతమ్ పాఠశాల విద్యార్థుల ఎంపిక



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు అండర్ -12 విభాగంలో గౌతమ్ ఉన్నత పాఠశాలకుచెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులు సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గౌతమ్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎంఎ.గఫార్, సాఫ్ట్ బాల్ జిల్లా సెక్రటరీ చెన్ను వెంకటేష్‌లు అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జి.వైశాలి, సిహెచ్.భార్గవి, యస్.నాగచైత్రికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్, స్వప్న, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గరుడసేవ మహోత్సవం

**- తరలివచ్చిన వేలాది మంది భక్తులు**

గంభీరావుపేట, ప్రభాతవార్త : శ్రీసీతారామచంద్రస్వామి గరుడ సేవ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా కన్నుల పండువగా సాగింది. గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీరామనవమి నుండి మొదలైన తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వరోజు ఆలయ ంనుండి బయల్దేరిన స్వామి వారిని గరుడ సేవపై పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి గరుడసేవ మహోత్సవంలో పాల్గొని మంగళహారుతులు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తొమ్మిదవ రోజైన శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని గ్రామంలో జాతర



సందడి నెలకొంది. రథోత్సవం తిలకించడానికి తరలివచ్చే పెద్ద ఎత్తున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. జాతరతో పలు దుకాణాలు వెలసి భక్తులతో రామాలయ పురవీధులు కిటకిటలాడుతున్నాయి. గరుడ సేవ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు దాహార్తి తీర్చడానికి స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలంలో మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలంలో జోగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 2 లక్షలు, ఎంపిటిసి నిధులు లక్ష రూపాయలతో సైడ్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం స్థానిక సర్పంచ్ మ్యాకల పర్శరాములు, ఎంపిటిసి మ్యాకల గణేష్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దశలవారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. జోగాపూర్ గ్రామంలో బస్టాండ్ ప్రాంతంలో డ్రైనేజ్ లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీర్ఘకాలికంగా ఉన్న సమస్య పరిష్కారానికి ఈ నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట మల్లేశం, వార్డు సభ్యులు ముకుందం,



నాగం గణేష్, మనోహర్, పర్శరాములు, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీలో మంత్రి కేటీఆర్‌ను బదానం చేస్తే సహించేది లేదు

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాన్లు**

గంభీరావుపేట, ప్రభాతవార్త : టిపిఎస్సి పరీక్ష పత్రాల లీకేజీలో మంత్రి కేటిఆర్‌ను బదనాం చేస్తే సహించేది లేదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాన్లు అన్నారు. గురువారం గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనములో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేపర్ లీకేజీ ఘటనలో మంత్రి కేటిఆర్ హస్తం ఉన్నట్లు ఎంత దుష్ప్రచారం



చేసినా యువత నమ్మకపోవడం ప్రతిపక్షాలకు పిచ్చి ముదిరిజ బజారున పడుతున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీలో మంత్రి కేటిఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని పెద్ద పెద్ద కంపెనీల పెట్టుబడులను తెలంగాణకు తెప్పించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ఆయన లక్ష్యమన్నారు. అటువంటి వ్యక్తిపై బురద చల్లడం మానుకోవాలన్నారు. దేశంలో ఏ ఒక్క మంత్రి మల్టీనేషన్ కంపెనీల పెట్టుబడులు తీసుకొస్తున్నారు చూపించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో మహనీయుల జీవిత చరిత్రను వెలుగులోకి తెచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరువ వద్దని అన్నారు. బిసిడి నుండి ఏ గ్రూప్‌కు మార్చాలని కోరారు. మొదటిసారి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గ్రామానికి వచ్చిన హనుమాన్లను ముదిరాజ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పరిషత్ శ్రీనివాస్, రమేష్, రవి, నరసింహులు, నారాయణ, మహేష్, పోచయ్య, అనురాధ, లావణ్య, సుజాత, నర్సవ్వ, మణెమ్మ, ఎల్లవ్వ, లత తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ చొరవతో పట్టణ వాసులకు తప్పనున్న కోతుల బెడద

**- ఒక్క కోతిని పట్టడానికి సుమారు నాలుగు వందల రూపాయల ఖర్చు**



ముస్తాబాద్, ప్రభాతవార్త : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఈ మధ్య కాలంలో కోతుల బెడద ఎక్కువై పలువురు గాయపడ్డ సంఘటనలు ఎంపీపీ జనగామ శరత్‌రావు దృష్టికి ప్రజలు తీసుకురాగా స్పందించిన ఎంపీపీ శరత్‌రావు ప్రత్యేక చొరవ చూపి బోను ద్వారా కోతులు పట్టే వారితో మాట్లాడి పట్టణానికి తెప్పించారు. సుమారు నాలుగు వందల రూపాయలు ఒక కోతిని పట్టడానికి ఖర్చు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. కోతులతో పట్టణ ప్రజలు, వ్యాపార, వాణిజ్య, వర్తకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిసి కోతులు పట్టే వారిని తెప్పించినట్లు తెలిపారు. ఆహారం ఎరగా చూపి బోనులో బంధించిన కోతులను ప్రత్యేక వాహనంలో సుదూర అటవీ ప్రాంతానికి తరలించి వదిలేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ నిర్ణయం తీసుకున్నందుకు పట్టణ ప్రజలు హర్షం వెలిబుస్తూనే, గతంలో గ్రామపంచాయతీ ద్వారా కుక్కలను పట్టించారని అందువల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో కుక్కల బెడద తగ్గలేదని, ఇట్టి విషయాన్ని గమనించి ప్రస్తుతం నామమాత్రంగా కాకుండా కోతుల బాధ నుండి పట్టణ ప్రజలకు పూర్తిగా విముక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. మొదటిరోజు పోతుగల్ రోడ్డులోని మార్కెట్ ప్రాంతంలో కోతులను పట్టడాన్ని ప్రారంభించగా, ఎంపీపీ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి పలువురు నాయకులు పర్యవేక్షించారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా తిరుపతి



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా చిర్రం తిరుపతిని నియమించారు. అలాగే కార్యదర్శిగా ఒరగంటి విజయ్‌ను నియమించినట్లు మండల అధ్యక్షులు రాకేష్ తెలిపారు. చందుర్తి మండలంలో బిజెపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ క్రియాశీలకంగా పనిచేస్తున్న చిర్రం తిరుపతి, ఒరగంటి విజయ్‌ల నియామకం వల్ల పార్టీకి మరింత లబ్ధిచేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా చిర్రం తిరుపతి, ఒరగంటి విజయ్‌లు మాట్లాడుతూ తమ నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన తిరుపతి, విజయ్‌లను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ అభినందించారు.

# పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటా బిజెపి ప్రచారం



గంభీరావుపేట, ప్రభాతార్త : తొమ్మిది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ హయాంలో ఓబీసీలకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి వివరిస్తూ గురువారం పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటా బిజెపి కార్యక్రమం నిర్వహించారు. మొదట గంభీరావుపేట మండల కేంద్రంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓబిసి మోర్చ మండలశాఖ అధ్యక్షుడు ఆకుల మురళీమోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నుండి ఓబీసీలకు చేసిన అభివృద్ధి గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఓబీసీలకు చేసింది ఏమీ లేదని బిసి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మేకర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు స్వామి, మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, నాగరాజ్‌గౌడ్, సర్వోత్తమ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు పండ్లు పంపిణీ



గంభీరావుపేట, ప్రభాతవార్త : హనుమాన్ జయంతి పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలో హనుమాన్ భక్తులకు స్వాగత్ ఫ్యామిలీ రెస్టారెంట్‌కు చెందిన టిఆర్ఎస్ నాయకులు సయ్యద్ సాదిక్ ఖదీర్‌లు గురువారం పండ్లు పంపిణీ చేశారు. హనుమాన్ శోభాయాత్రలో భాగంగా పలువురి హనుమాన్ భక్తులకు పండ్లను అందజేశారు. అదేవిధంగా సీతారామస్వామి గరుడ సేవ మహోత్సవం పురస్కరించుకుని పలువురు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండలశాఖ అధ్యక్షులు వహీద్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, రైతు సమన్వయ కోఆర్డినేటర్ కల్వకుంట్ల బాలకిషన్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బరిగెల అభిలాష్, దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు ట్రాక్టర్లు నడపొద్దు

**- ట్రాక్టర్లకు అన్ని అనుమతులు తప్పనిసరి**

**- రూరల సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి**



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలో ఇసుక ట్రాక్టర్ల యజమానులకు, డ్రైవర్లకు రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ట్రాక్టర్లకు నెంబర్లు, వే బిల్స్, నరడైవింగ్ లైసెన్స్‌లను చెక్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లు ట్రాక్టర్లు నడపొద్దని అన్నారు. ట్రాక్టర్‌లకు ఫిట్నెస్, రిజిస్ట్రేషన్లు, నెంబర్ ప్లేట్లతో పాటు అన్ని అనుమతులు ఉండాలని పేర్కొన్నారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## - సమ్మేళనానికి హాజరు కానున్న జిల్లా ఇన్‌ఛార్జి, జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్స్‌లో శుక్రవారం బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించడం జరుగుతుందని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ కుమార్, రైతు బంధు అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనెకుమార్ తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకు వచ్చే పార్టీని మరింత బలపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మేళనానికి బిఆర్ఎస్ జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ఎంపిటిసిలు రామగళ్ల పోచమ్మ మధు, బియ్యాని శామల సదానందం, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, గాదం స్రవంతి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, పప్పు చంద్రమౌళి, దొడ్ల రవి తదితరులున్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. గత కొద్ది రోజుల క్రితం జడ్పి చైర్మన్ పుట్టమధూకర్‌కు గ్రామానికి చెందిన దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి అందజేయగా, స్పందించిన జడ్పి చైర్మన్ మంథని జడ్పిటిసి తగరం సుమలత శంకర్ లాల్‌ను ఆదేశించగా, ఆమెతోపాటు ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో ఓడేడు గ్రామంలో స్థల పరిశీలన చేపట్టారు. త్వరలోనే జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## బిజెపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

రామగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే గురువారం ఏప్రిల్ 06నా భారతీయ జనతా పారీ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా రామగిరి మండలంలోని నాయకులు తెలంగాణ చౌరస్తా వద్ద గల బిజెపి జెండాను ఎగిరేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద పార్టీ బిజెపి అని అన్నారు. దేశంలో పేద ప్రజలకు అవినీతి రహిత పాలనను అందించడం దిశగా నిరంతరంగా పని చేస్తుందన్నారు. అందుకు నిదర్శనంగా పార్టీ దేశ వ్యాప్తంగా 303పై సీట్లు సాధించిందన్నారు. అదే విధంగా ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఎంపీ బండి సంజయ్‌ను అరెస్టు చేశారో.. ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. రాబోయ్యే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మూల్మూరి శ్రీనివాస్, నాయకులు తొట్ల రాజు, చక్రి, శ్రీకాంత్, భూమయ్య, తదితరులున్నారు.

## హనుమాన్ జయంత్యుత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు, కంచరబావి, తెనుగు వాడతోపాటు వివిధ ప్రాంతాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో గురువారం ఆంజనేయ స్వామి జయంత్యుత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పెద్దపల్లి మండలం బ్రహ్మణపల్లి దాసాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంత్యుత్సవాల వేడుకలు జరిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గాండ్ల మల్లేశం, ఆలయ కమిటీ చైర్మన్ తోట వెంకన్న, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంత్యుత్సవ వేడుకలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని హనుమాన్ ఆలయంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయమంతా హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగిపోయింది. ఆంజనేయ స్వామికి విశేష అలంకరణతోపాటు ప్రత్యేక పూజలు, తమల పాకులతో సహస్ర నామార్చన, పంచామృత అభిషేకాలతో అర్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ శ్యాంపటేల్, బండారి రాయమల్లు, దేవనపల్లి చక్రపాణి, సురేందర్, కండె సాగర్, రాజబాబు, శివ కుమార్, మల్లికార్జున్, మనోహర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



హనుమాన్‌జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలో గురువారం భక్తులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని పలు హనుమాన్‌దేవాలయాల్లో తెల్లవారుజామునుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ విగ్రహాలను అందంగా ముస్తాబు చేశారు. పట ్టణంలోని పెంజరుకట్ల, తమ్మిచెరువుకట్ట, రావులచెరువుకట్ట, విశ్వబ్రాహ్మణవీధి, బలవీరహనుమాన్, వాగుగడ్డ హనుమాన్ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలునిర ్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం రాత్రి స్థానిక శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయంనుండి రథం పట్టణంలో ఊరేగించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు.




## మంథనిలో ఘనంగా బిజెపి అవిర్బావదినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ అవిర్బావ దినోత్సవ వేడుకలను గురువారం మంథని బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్‌రెడ్డి పార్టీ పతాకాన్ని అవిష్కరించి వందేమాతర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి నిలుస్తుందన్నారు. ప్రారంభ దశలో దేశంలో కేవలం రెండు పార్లమెంటు స్థానాలు ఉండగా నేడు 303 పార్లమెంటు స్థానాలకు ఎదిగిందన్నారు. అదేవిధంగా అనేక రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందని ఆయన అన్నారు. ప్రపంచదేశాల మీడియాసంస్థలు కూడ బిజెపిని అత్యతం శక్తివంతమైన పార్టీగా అభివర్ణిస్తారన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి శ్రీనివాస్, బూత్‌స్వశకి కరాన్ అభియాన్ నియోజకవర్గ ఇంఛార్జీ చిలువేరి సతీష్, సీనియర్ నాయకుడు కొండపాక సత్యప్రకాశ్, రాపర్తి సంతోష్, భోగోజు శ్రీనివాస్, పోతరవేన క్రాంతికుమార్, రేపాక శంకర్, మల్లేశ్, బొల్లంపల్లి లక్ష్మణ్, ఎడ్ల సాగర్, దేవేందర్, పార్వతి విష్ణు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండల బిజెపి ఇంఛార్జీగా క్రాంతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని డివిజన్ ముత్తారం మండల బిజెపి ఇంఛార్జీగా మంథనికి చెందిన పోతరవేన క్రాంతికుమార్‌ను జిల్లా ఇంఛార్జీ రావుల రాంనాథ్ నియమించారు. ఈమేరకు గురువారం రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి క్రాంతికుమార్‌కు నియామాక పత్రాన్ని పార్టీకార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో పార్టీ భాద్యతలు అప్పగించిన జిల్లా ఇంఛార్జీ రాంనాథ్‌కు తనకు అవకాశం కలి ్పంచే విధంగా సహకరించిన చందుపట్ల సునిల్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మంథనిలో బిజెపి గెలుపే లక్ష ్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్‌స్వశకి కరాన్ అభియాన్ నియోజకవర్గ ఇంఛార్జీ చిలువేరి సతీష్, సీనియర్ నాయకులు కొండపాక సత్యప్రకాశ్, రాపర్తి సంతోష్, భోగోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాజుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాజుల అరుణ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఉన్న నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఎళ్లవేళలా కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా అరుణ్ అన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మంథని రఘువీర ప్రసాద్, సబ్బు సతీష్, నోముళ శ్రీధర్, గుండేటి రాజేశం, పాలడుగుల కనకన్న, పిట్టల రమేష్‌లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లలకు సుద్దులు, నీతికథలు చెప్పాలిపిల్లలకు సుద్దులు, నీతికథలు చెప్పాలి

-కల్వకుంట్ల గోపాల్‌రావు

- వినూత్న కార్యక్రమంతో పెద్దలకు అవగాహన

ముస్తాబాద్, ప్రభాతవార్త : మోహినికుంట గ్రామంలో మండల రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తాతయ్య, నాయనమ్మలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన చిన్ననాడు మన తాతయ్య, నాయనమ్మలు పిల్లలతో గడుపుతూ ఆటవిడుపుగా ఎన్నో సుద్దులు చెప్పేవారని రామాయణ, మహాభారత పురాణ గాథలతో పాటు నీతి కథలు చెప్పేవారని అందులో మనకు మంచేది, చెడు ఏది, సమాజం పట్ల మనం ఎలా ఉండాలనేది చిన్న వయస్సులోనే ప్రేమతో పెద్దవాళ్ల చెప్పే సుద్దులతో అవగాహన కలిగేదని మారిన నేటి కాలంలో పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్లకు పరిమితమై ఎక్కువగా చెడువైపు వెళ్లే ప్రమాదం ఉన్నందున స్కూల్లో ఉపాధ్యాయులపైనే భారం వేయకుండా మీవంతు బాధ్యతగా పిల్లలను స్కూల్ నుండి రాగానే రోజు ఓ గంటసేపు వారితో గడుపుతూ సుద్దులు, నీతి కథలు, పురాణ ఇతిహాసాల గూర్చి ఆటవిడుపుగా చెప్పాలని అందువల్ల పెద్దలకు పిల్లలతో గడిపిన సంతోషం ఉత్సాహం ఆరోగ్యానికి మేలు చేస్తుందని అలాగే పిల్లలకు మంచి, చెడులపై అవగాహన కలిగి భవిష్యత్తులో భావిభారత పౌరులుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# ఘనంగా బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ బిజెపి కార్యాలయంలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితమే పార్టీ పటిష్టతకు పునాది అని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ బిజెపి సాధారణ కార్యకర్త స్థాయి నుండి అత్యున్నత స్థానం అధిరోహించడానికి అవకాశమున్న పార్టీ కేవలం బిజెపి మాత్రమేనన్నారు. దేశంలో నరేంద్ర మోదీ అవినీతి రహిత, అభివృద్ధి పాలన ఏ విధంగా జరుగుతుందో తెలంగాణలో బిఆర్ఎస్ కుటుంబ అవినీతి నిజాం పాలనకు చరమగీతం పాడి బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, ఎంపీపీ బండ మల్లేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, రేగుల రాజ్ కుమార్, పిన్నింటి హన్మాండ్లు, బిళ్ల కృష్ణ, ఎర్రం మధు, సగ్గు రాహుల్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే-కుంగ్‌ఫూ

- మెంగని శ్రీనివాస్, పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడు



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బండి శ్రీనిత్య నేరెళ్ల రక్ష హైదరాబాదులో జరిగిన కుంగ్‌ఫూలో ప్రతిభ కనబరిచి సత్తా చాటిన ప్రథమ, ద్వితీయ పథకాలను సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మరియు పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడు మెంగని శ్రీనివాస్ విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మెంగని శ్రీనివాస్ మాట్లాడుతూ కరాటే కుంగ్ ఫూ ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఆత్మరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. శారీరక పెరుగుదలకు మరియు మానసిక వికాసానికి క్రీడలు, కళలు ఎంతో ఉపయోగపడతాయని, బాల్యంలోనే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ విద్యలో కూడా ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రాజూరి భూజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గురువారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రోజు రోజుకు నియంతలాగా మారుతుందని, అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. బండి సంజయ్ అరెస్టును తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు సిరం తిరుపతి, వంకాయల కార్తీక్, మెంగని శ్రీనివాస్, మోతుకుపల్లి గంగాధర్, మర్రి మల్లేశం, అంబాల శ్రీకాంత్, ఒరగంటి విజయ్, మార్త రాజు, లక్కర్సు మహేష్, కోన రవి, గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం గురువారం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, స్థానిక జడ్పీటీసీ నాగం కుమార్ తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతియేటా లోక కళ్యాణార్థం స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం మంచి కార్యక్రమమన్నారు. ఆ భగవంతుని కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అలాగే సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు ఉండాలన్నారు. మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, జోగాపూర్ ఎంపిటిసి గణేష్ పూజలు నిర్వహించారు.

## కొండాపూర్‌లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



ముస్తాబాద్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు చిగురు వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేసి భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారం చేపట్టే దిశగా ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, గాగిలాపురం అనిల్, లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, పెద్దూరి శ్రావణ్, లక్కిరెడ్డి మాధవరెడ్డి, ఐనేని అంజిరెడ్డి, కొత్తపల్లి శ్రీను, గంధం అజయ్, అయినేని భరత్, దాసోజి శ్రీను, కొత్తపెల్లి బాబు, వడ్ల నాగరాజు, చిగురు రాజశేఖర్, దాసోజు శ్రీను, కొత్తపెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



మల్యాల, ప్రభాత వార్త: బిజెపి ఆవిర్భావ దినోత్సవం గురువారం మల్యాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ పార్టీ జెండా ను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.... దేశంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని, రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి రానుందని అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పార్టీ కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల మల్లేశం, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, చక్రం గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేశం, గంగన్న, ఆనందం, మధు తదితరులు పాల్గొన్నారు.

-నూకపల్లిలో జెండా ఆవిష్కరణ..

మండలంలోని నూకపల్లి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, బోట్ల ప్రసాద్, గుండేటి గంగారం, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

## దళితులకు డప్పులు పంపిణీ చేసిన భూక్య గురుబాబు



ముస్తాబాద్, ప్రభాతవార్త : ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య గురుబాబు జన్మదినం సందర్భంగా గోపాల్‌పల్లె గ్రామంలో మండల రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు చేతుల మీదుగా దళితులకు సుమారు పదిహేడు డప్పులు పంపిణీ చేశారు. అనంతరం వారందరి సమక్షంలో కేక్ కట్ చేయించి గురుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల అధ్యక్షుడు లకావత్ నర్సింలు, సర్పంచ్ నరేష్, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మొర్రాపూర్ సర్పంచ్ దేవేందర్, గోపాల్‌పల్లె బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జగ్గు నరేష్, నారాయనోజు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ప్రతి కార్యకర్త అధికారమే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జమ్మికుంట పట్టణంలోని మోత్కుల గూడెం చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హాజరై మాట్లాడుతూ..... 1980 ఏప్రిల్ 6వ తేదిన ప్రారంభమై 2 స్థానాలతో ఎంపి స్థానాలతో గెలిచి నేటికి 303 పార్లమెంట్ స్థానాలతో 9 సంవత్సరాలుగా ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన అందిస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి అని, ఆకాంక్షలకు అనుగుణంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మోదీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియ జేసి మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, గాండ్ల సంపత్, కోరే రవీందర్, పల్లపు రవి, ఇటుకాల స్వరూప, స్వామి, రాజు, ఠాకూర్ రాకేష్, నిరూపమ రాణి, మహేందర్, లక్ష్మి, రవీందర్, కిషన్, రవీందర్, మహేష్, శ్రీనివాస్, పోచయ్య, శ్రీనివాస్, శరత్ కుమార్, మల్లయ్య, శ్రీనివాస్, రాజమౌళి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పై వివరణ

**- ఓబిసి మోర్చా హుజూరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల రాజేందర్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రతి ఒక్క కార్యకర్త ఇంటింటికి వెళ్ళి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఓబిసి మోర్చా హుజూరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల రాజేందర్ అన్నారు. పల్లె పల్లెకు ఓబిసి - ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని హుజూరాబాద్ అసెంబ్లీ పరిధిలోని జమ్మికుంట పట్టణంలో పట్టణ అధ్యక్షులు బూరుగుపల్లి రామ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చా హుజూరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలని తెలియజేసే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్,



జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబిసి మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి రామస్వామి, నాయకులు గణేష్, స్వరూప, మహేందర్, నిరూపమ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశస్వామి ఆలయం హనుమాన్ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో కొత్తపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు డింగరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, నరేంద్ర శర్మ, శేషం వరప్రసాద్ కొంత మంది స్వాములకు హనుమాన్ మాలలు వేసి, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. వేకువజామున పట్టు వస్త్రాలను, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్, హనుమాన్ గురుస్వామి, ఒల్లాల రమేష్, హనుమాన్ మాలదారులు, పోరండ్ల శ్రీనివాస్, కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, దిడ్డి సురేష్, మురారి గణేష్, గోపి, నాగరాజు, పూసల సతీష్, విజిగిరి రమేష్ సమర్పించగా శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి శ్రీ భక్తాంజనేయ స్వామిలకు పంచామృత అభిషేకం, నాగవల్లి దళం (తమలపాకుల) పూజ విశేష అలంకరణ తదుపరి ప్రధాన హారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మాగంటి భాస్కర్, ఆకుల మహేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష పరులకు ఉద్యోగుల ఆధ్వర్యంలో మజ్జిగ, పండ్లు పంపిణీ

**మల్యాల, ప్రభాత వార్త:**



కొండగట్టులో జరుగుతున్న జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి చేరుకుంటున్న హనుమాన్ దీక్ష స్వాములకు పలు సంస్థల దాతలు పలుచోట్ల మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. జగిత్యాల జిల్లా మండల పంచాయతీ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక సేవా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ నరేష్, జిల్లా పంచాయతీ అధికారులు అధ్యక్షులు రవి బాబు పాల్గొన్నారు. అంతేకాకుండా సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా కొండగట్టు జయంతికి వచ్చిన భక్తులకు తాగునీరు, మజ్జిగ, పండ్లను అందించే కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డిఎస్ లతా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వకీల్, పెన్షన్ జిల్లా సహాయ అధ్యక్షులు హనుమంత రెడ్డి, కార్యదర్శి విశ్వనాథం, ఉపాధ్యక్షులు యాకుబ్, నాగేందర్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూములపై సమీక్షా సమావేశం

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ లపై గురువారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకట మాధవరావు మాట్లాడుతూ మండలంలోని 1654 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తులు రాగా ఇల్లు, ఎలాంటి భూములు లేని వారిని 160 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మరో 80 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకుంటే పరిశీలిస్తామన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఈ ఎంపిక ప్రక్రియపై ఆమోదం తెలిపారు. వైస్ ఎంపీపీ జూకంటి శిరీష మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ లో 18మంది అర్హులు ఉన్నారని వారికి అందరికీ ఇండ్లులేని నిరుపేదలని వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని వారి పేర్లతో వినపత్రం ఆర్డీవో కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, తహసీల్దార్ అనుపమరావు, ఎంపీడీవో రామ్మోహన్ చారి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


## శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం



**ఎలిగేడు, ప్రభాతవార్త :** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం రోజున శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం ఆలయ ఈవో బోడుక సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి రథోత్సవాన్ని చూడడానికి చుట్టపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించే గోవింద నామాల మధ్య సంకీర్తనలు చేస్తూ రథం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం రథంపై ఉన్న స్వామివారి మూలవిరాట్‌కు మొక్కులు చెల్లించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి సేవలో గొట్టే ముక్కుల రవీందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, రాజభాస్కర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సర్పంచ్ కంకణాల భారతి జ్యోతి, ఉపసర్పంచ్ బొజ్జ శ్రీనివాస్, ఎంపీటీసీ గొట్టే ముక్కల రజిని, గ్రంధాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, సిఐ ఎర్ర మహేందర్, ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన బి. శ్రీనివాస్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా బి. శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు నిర్వహించిన బి. శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ కాగా గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బి. శ్రీనివాస్ కు మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీకి కమీషనర్‌గా గా పని చేయాలంటే అది కత్తి మీద సామే, ఈ కమిషనర్ అయినా మున్సిపాలిటీలో మార్పులు తేస్తారో లేదో వేచి చూడాలి.

# రాష్ట్రంలో ఆరాచక పాలన

**టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజిలో కేటిఆర్‌ను విచారించాలి**
**పేపర్ లీకేజి చర్చ కనుమరుగు చేసేందుకు బండి సంజయ్ అరెస్ట్ తెరపైకి**
**చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని భర్తరఫ్ చేస్తే కెటిఆర్ బండారం బయట పడుతుందని అండ**
**వాస్తవాలను వెలికి తీసేలా ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డి,బండి సంజయ్‌కి నోటీసులా...?**
**లిక్కర్ స్కాంలో ఎందరినో అరెస్టు చేస్తున్నా కవిత విషయంలో**
**ఎందుకు ఉదాసీనంగా ఉన్నారు....?**
**30 లక్షల మంది కుటుంబాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.**
**పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజిలో ప్రభుత్వ అసమర్ధత**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు కప్పిపుచ్చడానికే ఎంపి బండి సంజయ్‌ని అరెస్టు చేయడం స్పష్టంగా తెలుస్తుందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.టిఎస్పీఎస్సీ లో రాజశేఖర్‌రెడ్డి,ఆంధ్ర ఉద్యోగి ఎలా చొరబడ్డారు.ప్రభుత్వ పెద్దల అండదండలతోనే ఎటువంటి అర్హత పరీక్షలు లేకుండా చొరబాటు జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ జగన్మోహన్‌రావు మంత్రి కెటిఆర్‌కు అత్యంత సన్నిహితుడు,ఆత్మీయుడు.మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన కెటిఆర్ పిఏ తిరుపతి ద్వారా తాటిపల్లి గ్రామానికి చెందిన టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజిలో ఏ2 నిందితుడు రాజశేఖర్‌రెడ్డికి టిఎస్పీఎస్సీ లో కెటిఆర్ ఆశీస్సులతో ఉద్యోగం వచ్చిందనడంలో సందేహం లేదన్నారు.మంత్రి కెటిఆర్ ఇటీవల సిరిసిల్ల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని వందకు పైగా ఒక్కరికి మాత్రమే మార్కులు వచ్చాయని అన్నారని,సిట్ విచారణలో మాత్రం 30 మందికి పైగా 100 మార్కులు వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది.ఈ విషయమై మంత్రి కెటిఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.టిఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజిలతో రాష్ట్రంలోని 30 లక్షల కుటుంబాల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది. నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికి తీసేలా ప్రశ్నిస్తే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి నోటిసులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.మంత్రి కెటిఆర్‌కు ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని,ఎందుకు విచారించడం లేదని నిలదీశారు.

**ఆంధ్ర ఉద్యోగి టిఎస్పీఎస్సీలోకి ఎలా చొరబడ్డాడు...:** రాజశేఖర్ రెడ్డి టిఎస్పీఎస్సీ లో నియామకంపై రాజకీయ ప్రమేయం ఉందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించే వద్దన్నదే లక్ష్యంగా కనబడుతోంది.రేపు తనకు నోటీసులు వచ్చినా ఆశ్చర్యం లేదని జీవన్‌రెడ్డి అన్నారు.పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రశ్నాపత్రాల లీకేజి మాట్లాడడంతోనే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పోలీస్ వ్యవస్థను కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామని చెబుతున్న ప్రభుత్వం బండి సంజయ్ ఫోన్ వివరాలను ఎందుకు సేకరించడం లేదని ప్రశ్నించారు.టిఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజి బాధిత యువతకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,పిసిసి ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ చాంద్‌పాషా,చందా రాధాకిషన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నేహాల్,పూర్ణచందర్‌రెడ్డి,లైసెట్టి విజయ్ పాల్గొన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు

**- సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ సామల రాజేష్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని ఒగులాపూర్ గ్రామం నుండి గురువారం రోజున అక్రమంగా గోవులను హైదరాబాద్‌కు తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. వీరు మాట్లాడుతూ గోవుల అక్రమ తరలింపు సమాచారం అందుకున్న ఎస్సై, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని మార్కెట్‌కు తరలిస్తున్న నాలుగు ఆవులు, ఒక లేగదూడను టీఎస్ 07 యూహెచ్ 5591 నెంబర్ గల వ్యాన్‌లో తరలించే క్రమంలో పట్టుకున్నట్లు, వ్యాన్‌ను స్వాధీన పరుచుకున్నట్లు, గోవులను గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు అయిన వారిలో ఎండీ వాజిద్ కొత్తపేట రంగారెడ్డి జిల్లా, పిన్నింటి స్వామి సంజీవ్‌నగర్, సిద్ధిపేట జిల్లాకు చెందిన వారు కాగా, పై ఇద్దరికి యజమాని అయిన సయ్యద్ హమీద్, సిద్ధిపేటకు చెందిన వ్యక్తి మాత్రం పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. చిగురుమామిడి మండలంలో అక్రమంగా గోవులను మార్కెట్‌కు తరలించే చర్యలకు పాల్పడితే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేష్ తెలిపారు.

# 6.7 కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు భూమిపూజ

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని మల్లారం వైపు మరియు శాత్రాజుపల్లి వైపు వెళ్లే రెండు కల్వర్టులపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేములవాడ దేవాలయ అభివృద్ధిలో భాగంగా రహదారులు గొప్పగా ఉండాలనే ఉద్దేశ్యంతో 125 కోట్లతో రింగ్ రోడ్డు వేసుకున్నామని అదేవిధంగా 30 కోట్లతో రేడియల్ రోడ్లు, చిన్న చిన్న వంతెనలు పూర్తి చేసుకున్నామన్నారు. మన మూలవాగుపైన రెండవ వంతెన కూడా వచ్చే వానాకాలం లోపు పూర్తి అయ్యే పనులు పునఃప్రారంభం అయ్యాయని నేడు 3 కోట్ల 50 లక్షలతో మల్లారం వైపు వెళ్లే కల్వర్టు దగ్గర మరియు శాత్రాజుపల్లి వద్ద 3 కోట్లత 25 లక్షలతో రెండు హైలెవెల్ బ్రిడ్జి లకు భూమిపూజ చేసుకోవడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. అలాగే 12 కోట్లతో నక్కవాగుపై బ్రిడ్జి కొరకు వచ్చేవారంలో జీ.ఓ రాబోతున్నదని ఇలా వేములవాడ పుణ్యక్షేత్రం చుట్టూ రహదారుల అభివృద్ధికి మంత్రి కేటిఆర్ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అంతేకాకుండా వేములవాడ పట్టణ మరియు దేవాలయ అభివృద్ధి కొరకు మంత్రి కేటిఆర్ 50 కోట్ల నిధులు ప్రకటించి 30 కోట్లు విటిడిఏలో జమ చేయడం జరిగిందన్నారు. వాటితో బద్దిపోచమ్మ దేవాలయం అభివృద్ధిలో భాగంగా 18 కోట్లతో ఎకరం స్థలం ఇదివరకే సేకరించామని, అక్కడ ఆ స్థలంలో 10 కోట్లతో గొప్పగా బోనాల మండపం అన్ని వసతులు కల్పించడం మరియు 12 కోట్లతో గుడిచెరువు సుందరీకరణలో భాగంగా ఘాట్లు ఏర్పాటు చేసుకోవడం కొరకు వచ్చే వారంలో మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేయనున్నారన్నారు. అదేవిధంగా సాంస్కృతిక, వేదం మరియు నృత్యం, గానం కలుపుకొని వాటికి సంబంధించిన పాఠశాలలు మరియు భవన సముదాయాలు 4 కోట్లతో కట్టబోతున్నామని అలాగే నాంపల్లి గుట్ట పైన 2 కోట్లతో కల్యాణ మండపం నిర్మించబోతున్నామని అలాగే శివార్చన జరిగే స్టేజీ శాశ్వత స్టేజీ కొరకు 80 లక్షలతో నిర్మిస్తామన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్‌కు టియుఎఫ్ఐడిసి నుండి 20 కోట్లు మంత్రి కేటిఆర్ మంజూరు చేశారని మరో 10 కోట్లు అడగగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు 1200 రాబోతున్నాయని నిరుపేదలకు సంతోషంగా అందిస్తామని అదేవిధంగా మొదటి దఫాలో 100 దళితబంధు యూనిట్ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని ఇప్పుడు నియోజకవర్గానికి 1100 దళితబంధు యూనిట్లు రాబోతున్నాయని వాటిని మన దళిత బిడ్డలకు పారదర్శక ంగా అందిస్తామని అన్నారు. ఇలా వచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ఎన్నికలకు ప్రజల దగ్గరకు వెళ్తామని మా ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని కథలాపూర్, అర్బన్ మండలాల్లో గొప్పగా మా వేలాది మంది కార్యకర్తలు, నాయకులు వస్తున్నారంటే చిత్తశుద్ధితో ప్రభుత్వం, మేము పనిచేస్తున్నామని వచ్చే కాలంలో కూడా పారదర్శకంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు రామతీర్థపు కృష్ణవేణి హరీష్, ఇప్పపూల అజయ్, నరాల శేఖర్, యాచమనేని శ్రీనివాస్, రెండుముంతల జయ సలీం, కోఆప్షన్ సభ్యులు బాబూన్, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా.....
# బాధితులకు ఆపద్బాంధవుడుగా సిఎం కేసీఆర్

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**వీణవంక, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ ఆడబిడ్డలకు అండగా.... బాధితులకు ఆపద్బాంధవుడుగా ఆర్థిక సహాయం అందిస్తూ దేశంలోనే ఏకైక వ్యక్తి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కొనియాడారు. గురువారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి, ఎలబాక, చల్లూరు, పోతిరెడ్డిపల్లి, దేశాయిపల్లి, కోర్కల్, కొండపాక, మల్లారెడ్డిపల్లి, కిష్టంపేట, హిమ్మత్ నగర్ తో పాటు తదితర గ్రామాల్లో ప్రభుత్వం నుండి మంజూరు అయిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు రాగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై గ్రామాల్లోని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్ళి కేసీఆర్ చెక్కులను అందజేసి అప్యాయంగా పలకరించి అందజేశారు. ఆ వెంటనే లబ్ధిదారులను ఆశీర్వదించి సాగనంపారు. వివిధ కారణాలతో అనారోగ్యంతో పాటు ఇబ్బందుల్లో ఉన్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచులు ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు సుజాత కిషన్ రెడ్డి, కాంతారెడ్డి, జ్యోతి రమేష్, అనూష సతీష్ గౌడ్, బండారి ముత్తయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు వీరారెడ్డి, రజిత పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ రెడ్డితో పాటు నేతలు తాళ్ళపల్లి శ్రీనివాస్, తిప్పని ప్రశాంత్, దుర్గం బిక్షపతి, రాకేష్, కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**పలు గ్రామాల్లో సమస్యలు వినతి...:** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి, ఎలాబాక తదితర గ్రామాల్లో గ్రామాభివృద్ధి సమస్యలు, పింఛన్లు తదితర సమస్యలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి విన్నవించడంతో స్పందించి, సమస్యల పరిష్కారం కై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# ఘనంగా బీజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో గురువారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జండాను ఎగుర వేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడి సందేశాన్ని విన్నారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 1952లో శ్యామా ప్రసాద ముఖర్జీ, పండిట్ ధీన్ దయాల్ ఉపాధ్యాయ స్థాపించిన జనసంఘ్ మాతృ పార్టీ నుంచి 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణా ఆధ్వానిలు భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని గుర్తుచేశారు. రానున్న రోజులలో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. 1984లో భారతీయ జనతా పార్టీ రెండు లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకుంటే అందులో ఒకటి మన తెలంగాణలోని హనమకొండ స్థానమని, గెలిచింది కీ.శే చందుపట్ల జంగారెడ్డి అని గుర్తు చేసుకుంటూ 2024లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సీనియర్ నాయకులు ఉప్పుల రమేష్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, అరెల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు తడిగొప్పుల రమేష్, మల్యాల సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎండి షఫి, మండల కార్యదర్శి మురహరి గోపాల్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండి రియాజ్, మట్ట పవన్ రెడ్డి, జంగం సమ్మయ్య, వేముల జైపాల్ రెడ్డి, నూనే శివ, కమ్మగోని అజయ్, విజయ్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# వేటగాళ్ల ఉచ్చుకు యువకుడి ప్రాణం బలి..

-అటవీ ప్రాంతంలో కరెంట్ తీగలు తగిలి మృతి-రోడ్డున పడ్డ కుటుంబం

-మృతుని ఇద్దరు చిన్నారులు-జై సేవాలాల్ తండాలో విషాదం

-బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న తండావాసులు



కోనరావు పేట,ప్రభాతవార్త



వన్యప్రాణులను వేటాడి సంహరించేందుకు వేటగాళ్లు అమర్చిన కరెంట్ తీగలకు తగిలి ఓ నిండు ప్రాణం బలైంది. కుటుంబ పెద్దను వేటగాళ్ల ఉచ్చు రూపంలో బలిగొనడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఇద్దరు చిన్నారులకు తండ్రి లేకుండా పోయిన ఘటన కోనరావుపేట మండలం వట్టిమల్ల జై సేవాలాల్ తండాలో గురువారం తెల్లవారు జామును చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జై సేవాలాల్ తండాకు చెందిన భూక్య కిషోర్(28) అనే గిరిజన యువకుడు కరెంట్ తీగలకు తగిలి మృతి చెందాడు. కిషోర్ తెల్లవారు జామున మరిమడ్ల గ్రామానికి చెందిన మల్లేశం అనే వ్యక్తికి చెందిన పొలంను అచ్చు కట్టేందుకు గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీపంలోని అటవీ ప్రాంతానికి బైక్ పై వెళ్లాడు. చీకటిగా ఉండడంతో వెనుకాల వస్తున్న ట్రాక్టర్లను తీసుకవెళ్లేందుకు బైక్‌ను పక్కన నిలిపి వెళ్లుతుండగా,అప్పటికే అక్కడ వన్యప్రాణుల గురించి అమర్చిన కరెంట్ తీగలకు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. వెనుక వచ్చేవారు గమనించి కుటుంబ సభ్యులకు,పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రమాకాంత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతినికి భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. గత కొంత కాలంగా చందుర్తి మండలం బండపల్లికి చెందిన కొందరు వ్యక్తులు ఈ అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు కోసం కరెంట్ తీగలకు అమర్చుతున్నట్లు మరిమడ్ల వాసులు తెలిపారు. జంతువుల కోసం పెట్టిన కరెంట్ తీగలు ఓ నిండు యువకుని ప్రాణాలను బలి తీసుకోవడంతో జై సేవాలాల్ తండాలో విషాదం నిండుకుంది.పోలీసుల బందోబస్తు మధ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.కాగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలువాలని స్థానికులు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో చొప్పదండిలో భారత ఆర్మీలో పనిచేసి రిటైర్డుఅయిన మరిమడ్ల మల్లేశం వారి సేవలను కొనియాడి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు నలుమాచు సుధాకర్, కార్యదర్శి గొల్లపల్లి నరేష్, కోర్ టీం సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ పెద్ది లక్ష్మీకాంతం, తాటికొండ శ్రీనివాస్, కొల్లూరి జితేందర్, సభ్యులు రాజేష్ పవార్, కొల్లూరి ఆంజనేయులు, మరిమడ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

రామడుగు ప్రభాతవార్త:



గత సంవత్సరం సెప్టెంబర్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు పెండింగ్ బిల్లులను మంజూరు చేయడం లేదని దీనితో సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్రామిరెడ్డి తెలిపారు. గురువారం గ్రామంలోని మంచి నీటి పైపు లైను రిపేరు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి గ్రామాభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రతి రోజుగ్రామంలో త్రాగునీటి సమస్యలు ట్రాక్టర్ డీజిల్‌కు రెండు మూడు రోజుల కొకసారి డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని వీదిలైట్ల కొరత కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేసి సర్పంచ్‌లను ఆదుకోవాలని సర్పంచ్ కర్ర సత్యప్రసన్న, వెంకట్‌రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ముత్తారం ట్రాన్స్‌కో ఎఇగా అజ్మీరా హన్మదాసు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల ట్రాన్స్‌కో ఎఇగా అజ్మీరా హన్మదాసు గురువారం విధులు చేరారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాస్ బదిలీ కాగా, పతిరా మండలంలో ఎఇగా విధులు నిర్వహిస్తున్న అజ్మీరా హన్మదాసును ముత్తారం ట్రాన్స్‌కో ఎఇగా ఉన్నతాధికారులు బదిలీ చేయగా, గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో సిబ్బంది ఎఇకి అభినందనలు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం - ట్రాన్స్‌కో ఎఇ అజ్మీరా హన్మదాసు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, గోపాల్ పూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ముత్తారం ట్రాన్స్‌కో ఎఇ అజ్మీరా హన్మదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, మరమ్మతుల దృష్ట్యా అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా జ్ఞాన సరస్వతిఆలయంలో సత్యనారాయణ వ్రతాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం ఎనిమిది గంటలకు జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించిన అనంతరం దంపతులతోసామూహిక సత్యనారాయణ వ్రతాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ బావ్యం నవీన్‌కుమార్, సింహచలం జగన్‌మోహన్‌స్వామి లు సత్యనారాయణ వ్రతాన్ని వేద మంత్రోచ్చరణ నిర్వహించి వ్రతం యొక్క ప్రాముఖ్యతను దంపతులకు భక్తులకు వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పల్లకిసేవా, ఉంజల్ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.

## 3వ రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో 3వ రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు జరిగాయి. మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో గురువారం 225 మందికి గాను 223 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, ఒక విద్యార్థి గైరా హాజరు కాగా, ఒక విద్యార్థికి అంగవికలాంగుడు కావడంతో పరీక్ష మినహాయింపు ఉందని ఇన్‌ఛార్జి మండల విద్యాశాఖాధికారి పల్లెపాటి సంపత్ రావు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ కొమురయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్‌తోపాటు 12 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేషన్ విధులు నిర్వహించారని తెలిపారు. కాగా ఫ్లైయింగ్ స్క్వాడ్ సంపత్ రావు బృందం పరీక్ష కేంద్రంలో తనిఖీలు చేశారు.

## మైక్రో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని హరిపురం, ఒడేడు ప్రాథమిక పాఠశాలల్లోని ఆరు, ఏడు సంవత్సరాలలోపు పిల్లలకు మైక్రో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కోసం ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా పరీక్షలను గురువారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకరా దేవి నిర్వహించారు. మొత్తం ముగ్గురికి పరీక్షలు నిర్వహించగా, అందరికీ నెగిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నీరజ్, సూపర్ వైజర్స్ వీరేశం, లలిత, హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాస్, స్వామి, ఆశా వర్కర్లు సుజాత, సరిత, ఎఎన్ఎంలు సునీత ఉన్నారు.

## ముత్తారం బిజెపి ఇన్‌ఛార్జిగా పోతరవేణి క్రాంతి కుమార్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల బిజెపి ఇన్‌ఛార్జిగా బోయిని పేటకు చెందిన పోతరవేణి క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్ ఆయన నియామకాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన రావుల రాంనాథ్‌కు, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మంథనిలో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని వెల్లడించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని పారుపల్లి పంచాయతీ పరిధి శాత్రాజుపల్లికి చెందిన ముంజం దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను, అదేవిధంగా గ్రామానికి చెందిన మేకల చిరంజీవి కొన్ని రోజుల క్రితం నుంచి పక్షవాతంతో బాధ పడుతుండగా ఆయనను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. ముందుగా దేవేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చిరంజీవికి మెరుగైన వైద్యం కోసం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# రాఘవపట్నం గ్రామంలో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు





- స్వామివారిని దర్శించుకున్న మంత్రి కొప్పుల,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.వేద పండితుల మంత్రోచ్చరణలతో జైశ్రీరామ్,జై హనుమాన్ అనే నినాదాలతో రాఘవపట్నం గ్రామంలోని గుండు ఆంజనేయస్వామి ఆలయంలో దీక్షపరులు కరతాల ధ్వనులతో మారుమ్రోగింది.హనుమాన్ జయంతి సందర్భంగా గుండు హనుమాన్ స్వామి దేవాలయం జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వేలాదిగా హనుమాన్ భక్తులు పూజలు చేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు రంగయ్యపంతులు,ఆంజనేయులుపంతులు,వేద పండితులు విష్ణుమాచార్యులు,ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్‌రెడ్డి,మాజీ చైర్మన్ నాగులపల్లి మైపాల్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ దీక్షపరులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**కరీంనగర్, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని సప్తగిరి కాలనీలో గల ప్రభుత్వ పాఠశాల, నారాయణ హై స్కూల్ పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు, త్రాగునీటి వసతి సౌకర్యాలు ఉన్నాయా.. లేవా.. అని, ప్లయింగ్ స్క్వాడ్స్, పోలీసులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్‌ను అనుమతించవద్దని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో కరీంనగర్ ఆర్‌డివో ఆనంద్‌కుమార్, తహశీల్దార్ సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గల షోయబ్ హాల్లఓ గురువారం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో అధ్యక్షుడు దండంరాజ్ రామచందర్ రావు, ఉపాధ్యక్షులు అళవందార్ వేణు మాదవ్, ప్రధాన కార్యదర్శి భూపల్లి బానయ్య, కోశాధికారి ఎం.విజయబాబు, సలహాదారులు టి.ఉమాకర్, కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.మీరా, ఎస్.నర్సింగ్ రావు, బంగారి రాజయ్య, మేరుగు రాజయ్య, పి.కుమారస్వామి, జయంత్ కుమార్ తదితరులున్నారు.



## వైకుంఠదామాలను సుందరీకరించాలి

- డిపిఓ వీరబుచ్చయ్య

**శంకరపట్నం, ప్రభాత వార్త:** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా తడి, పొడి చెత్త ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా, ట్రై సైకిల్ ద్వారా సేకరించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యాడ్, వర్మి కంపోస్ట్ కేంద్రాల్లో నిలువ చేస్తే తయారవుతున్న వర్మీ కంపోస్ట్‌ను రైతులకు విక్రయించాలని డిపిఓ వీరబుచ్చయ్య అన్నారు. గురువారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో పల్లెప్రగతి పనులు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపిఓ వీరబుచ్చయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామాల్లోని క్రీడా మైదానంలో పరికరాలను ఏర్పాటు చసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. మే మాసంలో రాష్ట్రస్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైకుంఠదామాలు, ప్రతి గ్రామంలో సుందరీకరించి వాడకంలోకి తీసుకుని రావాలని, నర్సీరీలను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహణ కొనసాగించాలని ప్రతి గ్రామంలో పారిశుధ్యం పచ్చదనం లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 2023 /



24 గ్రామ పంచాయతీ ఇంటి పన్నుల డిమాండ్ రిజిస్టర్‌లను తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముకిరాల కిషన్ రావు, ఎంపిడివో ఎండి. ఖాజా బషీరోద్దిన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7912 మంది హాజరు

- డిఈవో మాధవి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7912 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలలో గురువారం నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షలో 7915 మంది విద్యార్థులకు 7912 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ప్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను, డిఈవో 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

## సిపిఆర్‌పై అవగాహన అవసరం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి మనిషికి సిపిఆర్‌పై అవగాహన అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఆరోగ్య అధికారిచే జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మారుతున్న జీవన శైలిలో ప్రతి ఒక్కరూ వ్యాయామం, యోగతోపాటు సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అర్జున్, డాక్టర్స్ సంపత్, మమత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, కోర్టు పోలీసులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌లు, గిర్దవార్‌లను బదిలీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పరిపాలన సౌలభ్యం దృష్ట్యా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఇద్దరు సీనియర్ సిస్టెంట్‌లు, ముగ్గురు గిర్దవార్‌లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు జారీ చేవారు. రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎ.భవానీ ప్రసాద్‌ను ధర్మారం తహశీల్దార్ కార్యాలయానికి, ధర్మారం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎండి.ఖాజా పాషాను రామగుండం తహశీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. ధర్మారం తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 2గా పని చేస్తున్న వి.నవీన్ చంద్రను మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా, పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 2గా పని చేస్తున్న టి.అంజయ్యను ధర్మారం తహశీల్దార్ కార్యాలంలో గిర్దవార్ 2గా, రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 2గా పని చేస్తున్న డి.సతీష్ కుమార్‌ను పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 2గా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఆలయ ఫౌండేషన్ సేవలు

- సొంత ఖర్చులతో ఆసుపత్రి నిర్మించిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్
- ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదే గుణ సాగర్







**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పేద ప్రజలకు ఆలయ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదే గుణ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆలయ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పేద ప్రజలకు అండగా నిలిచి ఉచితంగా పలు రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో పేద ప్రజలకు ఉచితంగా విద్య, ఉద్యోగ, ఉపాధీ, వైద్య సేవలందించి పేద ప్రజలను ఆదుకుంటున్నారని ఆయన అన్నారు. తన పుట్టిన ఊరు మీద మమకారంతో బసంత్ నగర్ లో తన సొంత ఖర్చులతో కంటి ఆసుపత్రి కట్టించాలని ఆయన తెలిపారు. ఈనెల 10న ఆసుపత్రి ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు స్వంత ఖర్చులతో కంటి ఆసుపత్రి కట్టించి పేద ప్రజలకు అంకితం చేసి అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆలయ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై సిపి సమీక్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై రామగుండం కమీషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా పోలీసు అధికారులతో రామగుండం సిపి రెమా రాజేశ్వరీ గురువారం సమీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న పోలీసులు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్ష కేంద్రాల్లోనికి సెల్‌పోన్లు అనుమతించరాదని, విధుల్లో ఉన్నత అధికారులు సైతం సెల్ ఫోన్‌లు తీసుకు వెళ్లేందుకు వీలు లేదని, ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు ఎవరిని లోపలికి రానియ్యకుండా విధులు నిర్వర్తించాలని, పరీక్ష కేంద్రం చుట్టూ ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులు, గుంపులుగా ఉండరాదని సిపి తెలిపారని, అన్ని కేంద్రాల పరిధుల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.